

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 73 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 26 అక్టోబర్ 2026 | వెల : 4/-



## ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ డౌన్

- ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు
- నిపుణుల హెచ్చరికలు
- శీతాకాలం సమీపించిన వేళ, ఢిల్లీలో మరోసారి కాలుష్యం కోరలు చాస్తోంది
- వాయు నాణ్యత తగ్గిపోయి హానికరగాలులతో దేశ రాజధాని ఉక్కిరిబిక్కిరవుతోంది.
- ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులపై ఇది తీవ్ర ప్రభావం

## ఓటు నమోదుకు ముందుకు రాని

# యువత!

- తెలంగాణలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభించి దాదాపు నెల రోజులు
- ఇప్పటివరకు 5,23,758 మంది మాత్రమే దరఖాస్తు
- మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పరిధిలో 2,29,937
- వరంగల్-ఖమ్మం-నల్గొండ పరిధిలో 2,93,821 మంది మాత్రమే దరఖాస్తు
- ఫారం-18 సమర్పించడానికి నవంబర్ 6 వరకే ఎన్నికల సంఘం అవకాశం
- ఈసారి ఆశించిన స్థాయిలో ఓటర్లు నమోదు కాకపోవడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రత్యేకంగా క్యాంపులు పెట్టే అంశంపై దృష్టి
- మరోవైపు రెండు ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఫారం-18 ద్వారా వచ్చిన కొత్త దరఖాస్తుల విచారణ ఇంకా బీఎల్‌వో స్థాయిలోనే ఉండటం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.



హైదరాబాద్

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఓటు నమోదు (ఫారం-18) కోసం గ్రాడ్యుయేట్లు పెద్దగా ఆసక్తి చూపడం లేదనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది. ఈ ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభించి దాదాపు నెల రోజులు కావొస్తున్నా శనివారం వరకు రెండు స్థానాలకు కలిపి 5,23,758 అప్లికేషన్లు మాత్రమే వచ్చాయి. కొత్త ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం సెప్టెంబర్ 28న నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటివరకు మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పరిధిలో 2,29,937, వరంగల్-ఖమ్మం-నల్గొండ పరిధిలో 2,93,821 మంది మాత్రమే దరఖాస్తు చేశారు. ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా ఫారం-18 సమర్పించడానికి నవంబర్ 6 వరకే ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. 2021లో జరిగిన ఎన్నికల్లో మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పరిధిలో 5,31,268 మంది, వరంగల్-ఖమ్మం-నల్గొండ పరిధిలో 5,05,565 మంది కలిపి మొత్తంగా రెండు నియోజకవర్గాల్లో 10 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. ఈసారి ఆశించిన స్థాయిలో ఓటర్లు నమోదు - మిగతా3లో

## హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై

# ఏఐ నిఘా

- ట్రాఫిక్, వ్యర్థాల నియంత్రణే లక్ష్యంగా ఏర్పాట్లు
- హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఈ ఏఐ కెమెరాల ప్రణాళిక సిద్ధం
- మరికొన్ని రోజుల్లో దీనిని అందుబాటులోకి తీసుకురానున్నారు.
- నిర్మాణ వ్యర్థాలు, చెత్త వేయకుండా కట్టడి చేసేందుకు ఏఐ - ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.



హైదరాబాద్

హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్), సర్వీసు రోడ్ల వెంట తరచూ చెత్తను పారేస్తూ ఉంటారు. దీనిని అరికట్టేందుకు హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఒక ప్రణాళికను రూపొందించింది. నిర్మాణ వ్యర్థాలు, చెత్త వేయకుండా కట్టడి చేసేందుకు ఏఐ - ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా అక్రమంగా వ్యర్థాలను పారబోసే వాహనాలను ఆటోమేటిక్‌గా గుర్తించి, వాటి లైసెన్స్ ప్లేట్ నంబర్లను నమోదు చేస్తుంది. అలా చెత్త వేసిన వారికి భారీ జరిమానాలు విధించనున్నారు. అంతేకాకుండా ఓ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఆ ప్రాంతాన్ని పర్యవేక్షిస్తుంది. దీనిద్వారా వ్యర్థాలను వేస్తున్న వాహనాలపై తక్షణ చర్యలు తీసుకొనే వీలుంటుంది. ప్రస్తుతం అండర్‌పాస్‌ల సమీపంలో జనసంచారం తక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతాలలో - మిగతా3లో



## ఉగ్రవాదం ప్రపంచ శాంతికి ప్రాణాంతకమైన ముప్పు

- ఉగ్రవాదాన్ని రాజకీయ సాధనంగా ఉపయోగించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు
- ప్రపంచ దేశాలు దృఢ సంకల్పంతో ఏకమై దీనిని ఎదిరించాలని పిలుపు
- విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్

## ఆర్థిక వ్యవస్థలపై దాడులే ఆధునిక యుద్ధాలు

- బ్యాంకింగ్ రంగానికి సైబర్ ముప్పు
- రూ.169 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు ఒడిశాతోపాటు దేశవ్యాప్తంగా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయి
- భారత బ్యాంకింగ్ వ్యవస్థను సైబర్ ఉగ్రవాదుల నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది
- 'నేడు యుద్ధాలు కేవలం ఆయుధాలతో మాత్రమే జరగవని మనందరికీ తెలుసు
- ఒక దేశ ఆర్థిక వ్యవస్థపై దాడులు చేయడం ద్వారా కూడా ఆ దేశాన్ని బలహీనపరచవచ్చు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



## రైస్ మిల్లర్ల అక్రమాలపై

# ఉక్కుపాదం

- సన్నబియ్యం సరఫరాలో అక్రమాలపై రంగంలోకి సీఐడీ
- 14 మంది మిల్లర్లు అరెస్ట్
- నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లోని 16 రైస్ మిల్లులపై సీబీసీఐడీ అధికారులు దాడులు
- బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్మకం
- పౌర సరఫరాల సంస్థ అధికారుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన దర్యాప్తు బృందం
- ఇప్పటికే మూడు క్రిమినల్ కేసులు నమోదు.. 14 మంది మిల్లర్లను అరెస్ట్ చేసినట్లు అధికారులు వెల్లడి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో రైస్ మిల్లర్ల అక్రమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ప్రభుత్వం ఇచ్చిన నాణ్యమైన సన్న రకం ధాన్యాన్ని పక్కదారి పట్టించి, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి దొడ్డు రకం బియ్యం అప్పగిస్తున్న అక్రమార్కులపై సీఐడీ విభాగాన్ని రంగంలోకి దించింది. పౌర సరఫరాల సంస్థ అధికారుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన దర్యాప్తు బృందం, ఇప్పటికే మూడు క్రిమినల్ కేసులు నమోదు చేసి, 14 మంది మిల్లర్లను అరెస్ట్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. 2025--26 ఖరీఫ్ సీజన్‌లో పౌర సరఫరాల శాఖ 71.86 లక్షల మెట్రిక్ - మిగతా3లో



## మోదీపై ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

- చెలరేగిన రాజకీయ దుమారం
- దేశవ్యాప్తంగా నిరసనలకు బీజేపీ సిద్ధం!
- ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్
- ప్రభుత్వం ప్రజాస్వామ్య సూత్రాల్ని ఉల్లంఘిస్తోంది
- సర్ ప్రక్రియ ద్వారా ఎన్నికల్ని ప్రభావితం చేస్తోంది
- ఓ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ తండ్రిని ప్రస్తావిస్తూ ఖర్గే చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీయగా

## చిల్లర కోసం

# గొడవ

- మహిళా కండక్టర్‌ను బస్సులోంచి తోసేసిన ప్రయాణికురాలు
- టికెట్ విషయంలో మొదలైన వాగ్వాదం
- చిల్లర విషయంలో పెరిగిన వివాదం
- కదులుతున్న బస్సు కింద పడి గాయాలు
- మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరిలించారు



హైదరాబాద్

ప్రయాణికురాలితో చిల్లర విషయంలో జరిగిన వాగ్వాదం ఓ మహిళా ఆర్టీసీ కండక్టర్‌కు తీవ్ర గాయాలు కావడానికి దారితీసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సులో టికెట్ తీసుకోవడం, మిగిలిన చిల్లర ఇవ్వడం వంటి విషయాలపై మొదలైన వివాదం చివరకు ప్రమాదానికి దారితీసింది. కండక్టర్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరిలించారు. మిట్టగూడెంకు చెందిన ఓ ప్రయాణికురాలు మణుగూరు నుంచి భద్రాచలం వెళ్తున్న మణుగూరు ఆర్టీసీ డిపోకు చెందిన పల్లె వెలుగు - మిగతా3లో

# ఆర్థిక వ్యవస్థలపై దాడులే ఆధునిక యుద్ధాలు

ఆధునిక కాలంలో యుద్ధాలు కేవలం ఆయుధాలతోనే కాకుండా దేశాల ఆర్థిక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని కూడా జరుగుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత బ్యాంకింగ్ వ్యవస్థను సైబర్ ఉగ్రవాదుల నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ఆదివారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఏర్పాటు చేసిన డేటా సెంటర్, సైబర్ భద్రత శిక్షణ సంస్థను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రూ.169 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు ఒడిశాతోపాటు దేశవ్యాప్తంగా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయని తెలిపారు. 'నేడు యుద్ధాలు కేవలం ఆయుధాలతో మాత్రమే జరగవని మనందరికీ తెలుసు. ఒక దేశ ఆర్థిక వ్యవస్థపై దాడులు చేయడం ద్వారా కూడా ఆ దేశాన్ని బలహీనపరచవచ్చు. భారత్ ఆర్థికంగా బలపడుతున్న తరుణంలో, మన బ్యాంకింగ్ వ్యవస్థను సైబర్ నేరస్థులు, సైబర్ ఉగ్రవాదుల నుంచి రక్షించుకోవడం కూడా అంతే ముఖ్యం. నేడు, సైబర్ ముప్పుల రూపురేఖలు నిరంతరం మారుతున్నాయి. పాతబడిన వ్యవస్థలు, పాత శిక్షణా పద్ధతులు లేదా కాలం చెల్లిన సాధనాలతో ఈ కొత్త సవాళ్లను మనం ఎదుర్కోలేం. మనకు ఆధునిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అవసరం. ఇక్కడే ఈ కొత్త సైబర్ సెక్యూరిటీ సంస్థ కీలక పాత్ర పోషించనుంది' అని ప్రధాని మోదీ అన్నారు.

**సామాన్యులకు బ్యాంకింగ్ సేవలు**

దేశ బ్యాంకింగ్ రంగం ప్రస్తుతం ప్రపంచంలోనే సమర్థంగా పనిచేస్తున్న వ్యవస్థల్లో ఒకటిగా ఎదిగిందని ప్రధాని



పేర్కొన్నారు. ప్రజలకు రోజులో 24 గంటలూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. చిన్న వ్యాపారులు, సంప్రదాయ చేతివృత్తుల వారు, వీధి వ్యాపారులు, అసంఘటిత రంగ కార్మికులకు అధికారిక బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా ప్రయోజనాలు అందుతున్నాయని వివరించారు. గతంలో బ్యాంకింగ్ సేవలు కొద్దిమంది సంపన్నులు, పలుకుబడి ఉన్నవారికే ఎక్కువగా పరిమితమయ్యాయని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ధనికులకు రుణాలు సులభంగా లభించేవని, పేదలు, మధ్యతరగతి ప్రజలు, మహిళలకు తగిన అవకాశాలు దక్కలేదని ఆరోపించారు. 2014 తర్వాత సమతుల్య విధానాన్ని అనుసరించడంతో పరిస్థితుల్లో మార్పు వచ్చిందని పేర్కొన్నారు. గతంలో డెబిట్, క్రెడిట్ కార్డులు సామాన్యులకు అందని విలాస వస్తువులుగా ఉండేవని, ప్రస్తుతం అవి విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

**రానున్న దశాబ్దంలో మరింత సమర్థమైన సేవలు**

గత పదేళ్లలో బ్యాంకింగ్ సేవలు అందని వర్గాలకు వాటిని చేరువ చేయడంపై దృష్టి సారించామని మోదీ చెప్పారు. ఇక రానున్న దశాబ్దంలో బ్యాంకింగ్ వ్యవస్థను మరింత సమర్థంగా, విశ్వసనీయంగా మార్చడమే లక్ష్యమని తెలిపారు. బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండటమే కాకుండా, వాటిని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినియోగించుకునేలా చూడాలని అభిప్రాయపడ్డారు. డిజిటల్ లావాదేవీల భద్రత, వేగవంతమైన సేవలు, ఆర్థిక వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం భవిష్యత్తులో కీలకమని ఆయన వ్యాఖ్యల

**రూ.169 కోట్లతో కీలక సదుపాయాలు**

భువనేశ్వర్‌లో ఆర్‌బీఐ ఏర్పాటు చేసిన డేటా సెంటర్, సైబర్ భద్రత శిక్షణ సంస్థను ప్రధాని ప్రారంభించారు. డిజిటల్ బ్యాంకింగ్ సేవల భద్రతను బలోపేతం చేయడం, సైబర్ ముప్పులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచడం వంటి లక్ష్యాలతో ఈ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా బ్యాంకింగ్ సేవలు విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ భద్రతపై ప్రత్యేక దృష్టి అవసరమని మోదీ అన్నారు. కొత్త సదుపాయాలు ఈ దిశగా ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక ఒడిశా అభివృద్ధిపై కూడా ప్రధాని మాట్లాడారు. గనుల రంగం నుంచి మైక్రోచిప్‌ల తయారీ వరకు పలు రంగాల్లో రాష్ట్రం భవిష్యత్తును నిర్మించుకోగలదని అన్నారు. యువతకు కొత్త అవకాశాలు కల్పించే అనేక మార్గాలు తెరుచుకుంటాయని పేర్కొన్నారు.

# మోదీపై ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ మధ్య రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. బిహార్ రాజధాని పట్నాలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ తండ్రిని ప్రస్తావిస్తూ ఖర్గే చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీయగా బీజేపీ మండిపడింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు బీజేపీ నేతలు కాంగ్రెస్ అధ్యక్షుడిపై విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఇదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టేందుకు కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

బిహార్ తొలి ముఖ్యమంత్రి శ్రీకృష్ణ సింగ్ 139వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ ఘటన జరిగింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడిన వారందరినీ కాంగ్రెస్ పార్టీ జైలుకు పంపిస్తుందని ఖర్గే అన్నారు. ఇక్కడ ఖర్గే ప్రసంగిస్తున్న సమయంలోనే సంతోష్ కుమార్ అనే ఓ వ్యక్తి 'తిరుగుబాటు జరిగేంతవరకు మోదీ ఎక్కడికీ వెళ్లరు' అని అరిచారు. దీంతో స్పందించిన ఖర్గే ఆగ్రహంతో 'మోదీ కా బాప్ భీ జాయేగా, బాప్ భీ జాయేగా (మోదీనే కాదు, మోదీ తండ్రి కూడా వెళ్లాల్సిందే)' అని అన్నారు. ఈ వ్యాఖ్యల అనంతరం సభలో అలజడి రేగగా, నినాదాలు చేసిన ఆ వ్యక్తిని సభ నుంచి బయటికి పంపించారు. తన వ్యాఖ్యలపై ఖర్గే సమర్థించుకుంటూ, ప్రభుత్వం ప్రజాస్వామ్య సూత్రాల్ని ఉల్లంఘిస్తోందని, సర్ ప్రక్రియ ద్వారా ఎన్నికల్ని ప్రభావితం చేస్తోందని అన్నారు. ఇక ఖర్గే వ్యాఖ్యలను ఎన్డీఏ నేతలు తీవ్రంగా ఖండించారు.

**అమిత్ షా తీవ్ర విమర్శలు**

ఖర్గే వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎక్స్‌లో స్పందించారు. పట్నాలో మోదీ తండ్రిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా ఖర్గే అన్ని హద్దులను దాటారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు గతంలోనూ మోదీని,



ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని షా విమర్శించారు. వరుస ఓటములతో కాంగ్రెస్ తీవ్ర నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయిందని, చేసేదేం లేక వ్యక్తిగత దూషణలకు దిగుతోందని ఆరోపించారు.

'కాంగ్రెస్ అధ్యక్షుడి నోటి వెంట వచ్చిన మాటలు రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. ప్రధాని మోదీ, ఆయన కుటుంబంపై కాంగ్రెస్ నేతలు అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించడం ఇదేం మొదటిసారి కాదు. గతంలో ఆయన తల్లిని అవమానించారు. ఆయనను మర్చంట్ ఆఫ్ డెత్ అన్నారు. ఆయన పేదరికాన్ని ఎగతాళి చేస్తూ ఛాయ్‌వాలా అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ రోజురోజుకూ హద్దుల్ని దాటుతోంది. సంయమనం కోల్పోతుంది' అని అమిత్ షా పేర్కొన్నారు.

**నిబిన్ నబిన్ ఫైర్**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కూడా ఖర్గే వ్యాఖ్యలను తప్పుబట్టారు. రాజకీయ ప్రత్యర్థుల్ని విమర్శించేటప్పుడు కూడా గౌరవం, మర్యాదలు పాటించాలని పేర్కొన్నారు. మరణించిన కుటుంబ సభ్యులను రాజకీయ ప్రసంగాల్లోకి తీసుకురావడం తగదని అన్నారు. దేశాభివృద్ధి, ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలపై మాట్లాడేదేం లేకనే ప్రతిపక్షాలు ఇలా వ్యక్తిగత దాడులకు దిగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇంకా ఖర్గే వ్యాఖ్యలపై స్పందించిన బీజేపీ కూడా ఎక్స్‌లో తీవ్ర విమర్శలు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు రౌడీలు, గూండాలు వాడే భాషను ఉపయోగిస్తున్నారని పేర్కొంది. ఇది రాజకీయం కాదు, అచ్చం మాఫియా గ్యాంగ్ ప్రవర్తనలా ఉందని విమర్శించింది. ఇతర కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, గిరిరాజ్ సింగ్, పీయూష్ గోయల్ సహా మాజీ మంత్రులు, ఎంపీలు ధర్మేంద్ర ప్రదాన్, రవిశంకర్ ప్రసాద్, బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర, బిహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరీ కూడా ఖర్గే వ్యాఖ్యల్ని ఖండిస్తూ, తక్షణమే మోదీకి, దేశప్రజలకు ఖర్గే, రాహుల్, సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఖర్గేపై పోలీసులకు ఫిర్యాదు**

కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యాఖ్యలపై బిహార్ బీజేపీ పోలీసుల్ని ఆశ్రయించింది. పట్నాలోని పోలీస్ స్టేషన్‌లో మల్లికార్జున్ ఖర్గేపై ఫిర్యాదు నమోదు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, ఆయన తండ్రిని ఉద్దేశించి ఖర్గే అవమానకరమైన భాష ఉపయోగించారని ఆరోపించిన అక్కడి నాయకులు, ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఎస్ఐఆర్, బ్లాక్‌మనీని ప్రస్తావిస్తూ ఖర్గే విమర్శలు**

వివాదానికి ముందు ఖర్గే తన ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సర్‌ను తక్షణమే నిలిపివేయాలని, ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. భవిష్యత్తులో ఎన్నికల్ని బ్యాలెట్ పేపర్ విధానంలో నిర్వహించాలని, గత రెండేళ్లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తొలి 100 రోజుల్లో నల్లధనాన్ని తిరిగి తీసుకొస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేస్తూ, ఆ డబ్బు ఏమైందని ఖర్గే ప్రశ్నించారు. ఇంకా బిహార్ మాజీ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ఎన్డీయే కూటమితో కలవడాన్ని కూడా ఖర్గే విమర్శించారు. అయితే దీనిపై స్పందించిన జేడీయూ ఖర్గే ఆరోపణల్ని తోసిపుచ్చింది. ఎన్నికలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరిగాయని పేర్కొంది.

# ఓటును, దేశాన్ని కాపాడుకుందాం

## నవంబర్ 1న భారీ ర్యాలీకి రాహుల్ గాంధీ పిలుపు

ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, ఓట్ల చోరీ ఆరోపణలపై నిరసనగా నవంబర్ 1న ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రకటించారు. 'సేవ్ ది ఓట్ సేవ్ ది కంట్రీ' పేరుతో జన మార్చ్, భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, వ్యాపారులు సహా ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఓటర్ల జాబితాల నుంచి పేర్లను తొలగిస్తున్నారు. నిబంధనలను, చట్టాలను ఉల్లంఘిస్తున్నారు. అక్రమాలపై ప్రశ్నలు లేవనెత్తిన వారిపై లాఠీలతో దాడులు చేశారు. దీనిని ఏ పరిస్థితుల్లోనూ ప్రజలు మౌనంగా సహించరు. నవంబర్ 1న ఢిల్లీకి పదండి. ఓటును, దేశాన్ని కాపాడుకుందాం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు పౌరులు ఉద్యమంలో భాగస్వాములు కావాలి. ఓటు మీది. పోరాటమూ మీదే' అంటూ రాంలీలా మైదాన్?, ఢిల్లీ అని పోస్ట్?లో రాసుకొచ్చారు. అలాగే గమనిక అని తమ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పిస్తున్న బీజేపీ, దాని మిత్రపక్షాలకు వ్యంగ్యంగా కృతజ్ఞతలు తెలిపారు. ర్యాలీకి ముందు మరో ఏడు రోజులపాటు ఇదే ఉత్సాహంతో ప్రచారం కొనసాగించాలని వ్యాఖ్యానించారు.

**మూడు రోజులపాటు ఢిల్లీలోనే ఎంపీలు**

ఇదిలా ఉండగా, ర్యాలీ నేపథ్యంలో పార్టీ ఎంపీలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక సూచనలు చేశారు.



అక్టోబర్ 30,31, నవంబర్ 1 తేదీల్లో ఎంపీలంతా ఢిల్లీలో అందుబాటులో ఉండాలని కోరారు. ఓట్ల చోరీ ఆరోపణలు, ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో ఎంపీలు పాల్గొనేలా కాంగ్రెస్ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఎన్నికల అక్రమాలు, ఓట్ల తొలగింపును నిరసిస్తూ అక్టోబర్ 30న ఢిల్లీలోని అశోక్ హోటల్ వేదికగా విపక్షాలు మాక్ పార్లమెంట్ నిర్వహించనున్నాయి. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న జజుజ తీరును ఎండగడుతూ ప్రతీకాత్మకంగా ఆయనపై ఈ వేదికగా ప్రజా అభిశంసన చేపట్టనున్నారు. ఇండియా కూటమికి చెందిన ఎంపీలు, అగ్రనేతలంతా హాజరయ్యే ఈ సమావేశంలో జజుజకి వ్యతిరేకంగా ఒక బహిరంగ ప్రజా తీర్పును కూడా వెల్లడించనున్నారు. ఈ మాక్ పార్లమెంట్ ముగిసిన అనంతరం నవంబర్ 1న ఓట్ చోరీకి వ్యతిరేకంగా పదిలక్షల మందితో రాంలీలా మైదానానికి ఢిల్లీ చలో మార్చ్ నిర్వహించాలని కాంగ్రెస్ తలపెట్టింది.

**రామమందిర విరాళాలపై జైరాం రమేశ్ ప్రశ్నలు**

ఇదిలా ఉండగా, అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయ విరాళాల వ్యవహారాన్ని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ మరోసారి ప్రస్తావించారు. ప్రధాని మోదీ ఉత్తరప్రదేశ్ పర్యటన నేపథ్యంలో ఈ అంశంపై ఆయన స్పందించారు. ఆలయానికి వచ్చిన విరాళాలు, కానుకల లెక్కలపై అనుమానాలు ఉన్నాయని పేర్కొంటూ నిష్పక్షపాత దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఆలయ ట్రస్టీల నియామకంపైనా ప్రశ్నలు లేవనెత్తారు. బీజేపీ, విశ్వహిందూ పరిషత్, ఆర్‌ఎస్‌ఎస్‌తో సంబంధాలున్న వ్యక్తులను ట్రస్టీలుగా నియమించారని ఆరోపించారు. విరాళాల వ్యవహారంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. 2021లో నిధి సమర్పణ కార్యక్రమం, కార్పస్ విరాళాల ద్వారా మొత్తం రూ.3,264 కోట్లు సేకరించినట్లు ఆర్‌ఎస్‌ఎస్, ఆలయ ట్రస్టు వెల్లడించిన గణాంకాలను జైరాం రమేశ్ ప్రస్తావించారు. 2024లో తొమ్మిది నెలల్లో 13.55 కోట్ల మంది భక్తులు అయోధ్యకు వచ్చారని, 2025 మహాకుంభమేళా సమయంలో మరో పది కోట్ల మంది వరకు సందర్శించారని పేర్కొన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 ఫిబ్రవరి 28 వరకు సుమారు 16 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు చెబుతున్నప్పటికీ, హుండీలు, కౌంటర్ల ద్వారా రూ.82.78 కోట్ల కానుకలు మాత్రమే వచ్చినట్లు నివేదికలు పేర్కొంటున్నాయని ఆయన అన్నారు. ఈ గణాంకాల మధ్య ఉన్న వ్యత్యాసంపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

## ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ డౌన్



కొన్నేళ్లుగా శీతాకాలం వస్తోందంటే చాలు ఢిల్లీ ప్రజలను చలితో పాటు కాలుష్య భయమూ వెంటాడుతోంది. పొగమంచు, పడిపోతున్న గాలి నాణ్యత ప్రజారోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎలాంటి శ్వాసకోశ సమస్యలు లేనివారిని సైతం ఈ విషగాలి వదలడం లేదు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఈ కాలుష్యానికి అత్యంత సులువుగా బలవుతున్నారు. ఆస్తమా, జ్వూణ వంటి దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి వాయు కాలుష్యం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. కేవలం ఊపిరితిత్తులకే కాకుండా, ఇది హృద్రోగాలకూ దారితీసి, గుండెపోటు ముప్పును గణనీయంగా పెంచుతుందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "కాలుష్యం పెరిగితే సమస్యలు తీవ్రమవుతాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుంది. ఆస్తమా, సీఓపీడీ, ఊపిరితిత్తుల్లో ఫైబ్రోసిస్ లాంటి ముందస్తు సమస్యలు ఉన్నవారికి ఈ కాలుష్యం శాపంగా మారుతుంది. ఇక గర్భిణీలు కూడా దీనివల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే ప్రమాదం ఉంది"

దేశ రాజధానిలో కాలుష్య కోరల నుంచి రక్షించుకోవడానికి ప్రజలు తక్షణ స్వీయజాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ స్థాయిలను బట్టి బయటకు వెళ్లాలో, వద్దో తమపై తామే ఆంక్షలు విధించుకోవాలని స్పష్టం చేస్తున్నారు. "ఈ సీజన్‌లో గాలి నాణ్యత దెబ్బతింటుంది. ఏక్యూఐ300 దాటితే శ్వాసకోశ, గుండె జబ్బులు ఉన్నవారు బయట తిరగడం తగ్గించాలి. అదే 400 దాటితే అసలు బయటకు రాకూడదు. ఇక ఏక్యూఐ 200 నుంచి 300 మధ్య ఉంటే మాత్రం బహిరంగ ప్రదేశాల్లో వ్యాయామాలు పూర్తిగా మానుకోవాలి" అని ఊపిరితిత్తుల నిపుణుడు డా.వివేక్ నాంగియా తెలిపారు.

**అనవసరంగా బయట తిరగకపోవడమే!**

కాలుష్య ప్రాంతాలకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని ఇళ్లలోని గాలి నాణ్యతను మెరుగుపరుచుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని జనరల్ ఫిజిషియన్లు సూచిస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు... తగిన జాగ్రత్తలు తీసుకుంటూ..అనవసరంగా బయట తిరగకపోవడమే ఉత్తమమని చెబుతున్నారు.

"కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లేటప్పుడు మాస్క్ ధరించడం మంచి రక్షణ కవచంగా ఉంటుంది. అలాగే ఇళ్లలో, ఇండోర్‌లో గాలి నాణ్యతను మెరుగుపరచుకోవాలి. ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు.. ఈ నిబంధనలను తప్పక పాటించాలి"

ఢిల్లీలో చలికాలం అంటే కేవలం ఉష్ణోగ్రతలు పడిపోవడం మాత్రమే కాదు. ఊపిరి సలపని గాలి ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కొన్నేళ్లుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవస్థ కాలుష్య నివారణకు కఠినమైన ఆంక్షలను అమలు చేస్తున్నప్పటికీ పరిస్థితిలో ఆశించిన మార్పులు రావడంలేదు.

## ఉగ్రవాదం ప్రపంచ శాంతికి ప్రాణాంతకమైన ముప్పు



ఉగ్రవాదాన్ని రాజకీయ సాధనంగా వాడుకోవడాన్ని అంగీకరించబోమని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. కొన్ని దేశాలు ఉగ్రవాదం పట్ల కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే ఈ ముప్పు ఇంకా కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత అనుభవాలు ఎన్నో గుణపాఠాలు నేర్పుతున్నా, కొన్ని దేశాలు ఇప్పటికీ రాజకీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నాయని పాకిస్థాన్‌ను పరోక్షంగా విమర్శించారు. ఢిల్లీలో జరిగిన చిన్మయ మిషన్ 75వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన ఎక్కడో ఒక చోట జరిగే యుద్ధం, ప్రపంచమంతటా ఉన్న శాంతికి ముప్పుగా పరిణమిస్తుందని హెచ్చరించారు. "ఉగ్రవాదం శాంతికి మరో ప్రాణాంతక ముప్పు. దానిని రాజకీయ సాధనంగా ఉపయోగించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. దానిని ఎన్నటికీ సమర్థించలేం. ఎన్నడూ హేతుబద్ధం చేయలేం. అయినప్పటికీ, అన్ని దేశాలు ఏమాత్రం సహనాన్ని ప్రదర్శించకపోవడం వల్ల ఇది కొనసాగుతూనే ఉంది. చరిత్ర ఎన్నో పాఠాలు నేర్పినప్పటికీ, కొన్ని దేశాలు ఇప్పటికీ రాజకీయ లెక్కలకే ప్రాధాన్యతనిస్తున్నాయి."

ఉక్రెయిన్, పశ్చిమాసియాలో ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణలను ప్రస్తావించిన జైశంకర్ దౌత్యం, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సంక్షోభాల సమయంలో ఐక్యరాజ్యసమితి కేవలం ప్రేక్షకపాత్ర వహించకూడదని, నాయకత్వం వహించి పరిష్కార మార్గాలకు బాటలు వేయలాని జైశంకర్ అన్నారు. ప్రస్తుతం లోపభూయిష్టమైన ప్రపంచంలో జీవిస్తున్నామని, అయితే దాన్ని మరింత మెరుగుపరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా దాని ప్రభావం ఆ ప్రాంతానికే పరిమితం కాదని జైశంకర్ స్పష్టం చేశారు. ఒక చోట జరిగే సంఘర్షణ ప్రపంచవ్యాప్తంగా శాంతికి ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. అందువల్ల అన్ని దేశాలు శాంతిని కాపాడేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదం, యుద్ధాలు ప్రపంచ దేశాల భద్రతతో పాటు అభివృద్ధిపైనా ప్రభావం చూపుతాయని ఆయన వ్యాఖ్యానించారు. చరిత్ర నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలను కొన్ని దేశాలు విస్మరిస్తున్నాయని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదం విషయంలో రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, అన్ని దేశాలు ఒకే విధమైన కఠిన వైఖరిని అవలంబించాలని సూచించారు.

ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలను ప్రస్తావిస్తూ, సమస్యలను పరిష్కరించుకోవడానికి దౌత్యం, చర్చలే మార్గమని జైశంకర్ అన్నారు. యుద్ధాల వల్ల ఏర్పడే సంక్షోభాలను మరింత తీవ్రతరం చేయకుండా, చర్చల ద్వారా పరిష్కారాలను కనుగొనాలని సూచించారు. భారత్ మొదటి నుంచి ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు. చర్చలు, దౌత్యానికి ప్రాధాన్యం ఇవ్వాలనే భారత వైఖరి ప్రపంచ దేశాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని అన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం అనేక సమస్యలు ఉన్నప్పటికీ, పరిస్థితులను మెరుగుపరిచేందుకు దేశాలు నిరంతరం కృషి చేయాలని జైశంకర్ అభిప్రాయపడ్డారు. యుద్ధాలు, హింసకు బదులుగా శాంతి, సహకారం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రపంచ దేశాల మధ్య పరస్పర అవగాహన పెరిగినప్పుడే సంక్షోభాలకు పరిష్కారాలు కనుగొనడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

**శ్రేయస్సు, అభివృద్ధి అందరికీ అందాలి**

ప్రపంచంలో అభివృద్ధి, శ్రేయస్సు ఒకవైపు, సంఘర్షణ, హింస మరోవైపు ఉంటాయని జైశంకర్ అన్నారు. ఈ రెండింటినీ విడివిడిగా చూడలేమని పేర్కొన్నారు. ప్రపంచీకరణ, సంక్లిష్టమైన సరఫరా గొలుసులు, పరస్పరం అనుసంధానమైన మార్కెట్ల నేపథ్యంలో ఒక ప్రాంతంలో నెలకొనే అస్థిరత ఇతర ప్రాంతాలపైనా ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రపంచంలోని కొంతమంది ప్రజలు మాత్రమే శ్రేయస్సుతో జీవిస్తూ, మిగిలిన వారు లేమిలో కొనసాగితే స్థిరమైన అభివృద్ధి సాధ్యం కాదని జైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం సహా ప్రపంచం ఎదుర్కొంటున్న ఉమ్మడి ముప్పులపై దేశాలు మరింత స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ, అన్ని వ్యక్తీకరణల్లోనూ ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సమాజం దృఢ సంకల్పంతో ఏకం కావాలని పిలుపునిచ్చారు.

# ఓటు నమోదుకు ముందుకు రాని యువత!

-మొదటిపేజీ తరువాయి

కాకపోవడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రత్యేకంగా క్యాంపులు పెట్టే అంశంపై దృష్టి సారించాయి. తక్కువగా ఓటర్లు నమోదు అయితే గెలుపోటములపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉండడంతో గడువులోగా సాధ్యమైనంత ఎక్కువ మందిని ఓటర్లుగా నమోదు చేయించాలని పార్టీల ప్రజా ప్రతినిధులు, కో-ఆర్డినేటర్లు భావిస్తున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో కూడా ప్రత్యేక మీటింగ్‌లను ఏర్పాటు చేసి గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై దృష్టి కేంద్రీకరించాయి.



**వచ్చినవీ బీఎల్‌వో స్థాయిలోనే**

మరోవైపు రెండు ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఫారం-18 ద్వారా వచ్చిన కొత్త దరఖాస్తుల విచారణ ఇంకా బీఎల్‌వో స్థాయిలోనే ఉండటం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ప్రస్తుతం వారు ఎస్?ఐఆర్? నోటీసులు, విచారణ దశలో ఉండడం కూడా ఒక కారణంగానే చూడవచ్చు. దీనివల్ల పూర్తి స్థాయిలో పట్టభద్రుల స్థానాల ఓటరు కార్యక్రమం (ఫారం-18)పై దృష్టి సారించడం వారికి కొంత ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 90 శాతానికి పైగా ఫారం-18 పత్రాలు ఆన్‌లైన్ ద్వారానే వచ్చినట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

**మూడు దశల్లో ఓటరు వివరాల విచారణ**

కొత్త ఓటరు దరఖాస్తులను బీఎల్‌వో, ఏఈఆర్వో, ఈఆర్వో స్థాయిలో విచారణ చేసి తుది ఓటరు జాబితాలో చేర్చాల్సిన ప్రక్రియ ఉంటుంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పరిధిలో 1.91 లక్షల పత్రాల విచారణ ఇంకా బీఎల్‌వో స్థాయిలో ఉంది. ఈ నియోజకవర్గంలో మొత్తం 2.29 లక్షల దరఖాస్తులు రాగా, ఇందులో 4,695 మందివి మాత్రమే ఇప్పటి వరకు తుది ఓటర్ల జాబితాలో చేర్చడం కోసం వివిధ డివిజన్ల ఈఆర్వో(ఆర్డీవో)లు ఆమోదించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పరిధిలో 2.93 లక్షల ఓటు నమోదుకు దరఖాస్తులు రాగా, 1.96 లక్షల పత్రాలు బీఎల్‌వో స్థాయిలో విచారణ దశలోనే ఉండటం గమనార్హం. ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో 21,390 మందిని మాత్రమే తుది జాబితాకు పంపించారు. మిగతావి విచారణ దశలో, మరికొన్ని పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

# ఎదురుదాడులా.. లీగల్ నోటీసులా...

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి అనుసరిస్తున్న వ్యూహాలు తీవ్ర ఆసక్తికర చర్చకు దారి తీస్తున్నాయి. ఇటీవల మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ కోసం కొండపోచమ్మ సాగర్ కాలువ ద్వారా నీటిని మళ్లించారంటూ మీడియాలో వచ్చిన కథనాలు, కాంగ్రెస్ నేతలు చేసిన విమర్శలపై బీఆర్ఎస్ లీగల్ సెల్ వెంటనే రంగంలోకి దిగి లీగల్ నోటీసులు జారీ చేసింది. అంతకుముందు కూడా కేటీఆర్, హరీష్ రావుల పై ఎలాంటి ఆరోపణలు వచ్చినా.. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ వంటి అగ్రనేతలకు సైతం లీగల్ నోటీసులు పంపడమే ప్రథమ మార్గంగా ఎంచుకున్నారు. అయితే, రాజకీయ రణరంగంలో శత్రుపక్షాల బాణాలకు పదునైన రాజకీయ ఎదురుదా తో సమాధానమివ్వాల్సింది పోయి.. కోర్టుల చుట్టూ, నోటీసుల చుట్టూ తిరగడం బీఆర్ఎస్‌ను ఆత్మరక్షణ లో పడేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఎదసాధారణంగా ప్రజాస్వామ్య రాజకీయంలో ప్రజల్లోకి బలంగా వెళ్లేది వ్యూహాత్మక ఎదురుదాడి మాత్రమే. ప్రత్యర్థి ఒక ఆరోపణ చేసినప్పుడు దానికి అంతే పదునైన ఆధారాలతో, మీడియా, బహిరంగ సభల వేదికగా కౌంటర్ ఇచ్చి ఆ నరేటివ్‌ను తిప్పికొట్టడమే రాజకీయ పరిణతి. కానీ బీఆర్ఎస్ నేతలు ప్రతి చిన్న విషయానికి 'కోర్టుకు వెళ్తాం, లీగల్ నోటీసులు పంపాం అనడం వల్ల.. ప్రజల్లో ఒక రకమైన భావన ఏర్పడే ముప్పు ఉంది. నోటీసులు పంపడం వల్ల ఐపీసీ, క్రమశిక్షణా పరిధిలో చట్టపరమైన రక్షణ లభిస్తుందేమో కానీ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఆరోపణలు నిజమేనేమో, అందుకే మాట్లాడకుండా లీగల్ షీల్డ్ వెనుక దాక్కుంటున్నారు అనే సందేహాలకు ఆస్కారం లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.గతంలో కేటీఆర్ పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర సీనియర్ నాయకులకు లీగల్ నోటీసులు పంపిన ఘటనలు చూశాం. అయితే, భారతదేశంలో లీగల్ నోటీసు నోటీసుగానే మిగిలిపోయి, అవమాన నష్టపరిహారం కేసులు కోర్టుల్లో ఏళ్ల తరబడి సాగుతాయి. రాజకీయాల్లో ఎన్నికల ఫలితాలు,




ప్రజాభిప్రాయం క్షణాల్లో మారిపోతుంటాయి. అలాంటప్పుడు న్యాయపరమైన నోటీసులు ఇచ్చి ప్రకటనలకు పరిమితమవ్వడం కంటే, మైక్ ముందు నిలబడి ఆధారాలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తేనే పొలిటికల్ మైలేజ్ దక్కుతుంది. లీగల్ మార్గాన్ని ఆశ్రయించడం ద్వారా ఆరోపణలను మరింత కాలం వార్తల్లో సజీవంగా ఉంచినట్లవుతోందనే విమర్శలు కూడా ఉన్నాయి. బీఆర్ఎస్ వర్గాలు మాత్రం తమ లీగల్ వ్యూహాన్ని గట్టిగా సమర్థించుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని పథకం ప్రకారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చేందుకు అసత్య ప్రచారాలు చేస్తోంది అని వారు ఆరోపిస్తున్నారు. రాజకీయంగా మీడియా సమావేశాలు పెట్టి ఎన్ని కౌంటర్లు ఇచ్చినా, సామాజిక మాధ్యమాలు, అనుకూల మీడియా ద్వారా తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నందున.. దానికి చట్టపరమైన చెక్ పెట్టడమే సరైన మార్గమని పార్టీ భావిస్తోంది. నోటీసులు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో దుష్ప్రచారం చేసేవారిలో ఒక రకమైన భయం ఏర్పడుతుందని గులాబీ నేతలు వాదిస్తున్నారు. పొలిటికల్ మైండ్ గేమ్‌లో డిఫెన్స్ ఎప్పుడూ వీక్‌నెస్‌ను సూచిస్తుంది . అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజేపిలు బీఆర్ఎస్ బలహీనతలను పసిగట్టి వరుసగా ఆరోపణల వర్షం కురిపిస్తున్న వేళ.. బీఆర్ఎస్ కేవలం లీగల్ సెల్ కారెక్టర్‌కే పరిమితమైతే రాజకీయంగా తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. ప్రజలు నాయకుల నుంచి పదునైన వాగ్దాటిని, ప్రజాక్షేత్రంలో వీరోచిత పోరాటాన్ని కోరుకుంటారు తప్ప, న్యాయవాదుల కాగితపు పోరాటాలను కాదని అంటున్నారు.

# అవినీతి అధికారులకు సెక్రటేరియట్‌లో లాబీయింగ్

**హైదరాబాద్ :** తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ అధికారులు నెలకు సగటున 20 నుంచి 25 కేసుల వరకు నమోదు చేస్తూ లంచగొండి అధికారుల పాలిట సింహస్వప్నంగా మారుతున్నారు. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం, అక్రమాస్తుల కేసుల్లో దాడులు జరగడం రోజువారీ వార్తల్లో చూస్తూనే ఉన్నాం. అయితే, అలా రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన అధికారులు ఆ తర్వాత ఏమవుతున్నారు? కోర్టుల్లో శిక్షలు పడుతున్నాయా అంటే.. సచివాలయంలోని కొన్ని విభాగాల మద్దతుతో, చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని విచారణ నుంచి హాయిగా తప్పించుకుంటున్నారనే సంచలన నిజాలు బయటపడ్డాయి. హైదరాబాద్‌కు చెందిన ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సొసైటీ ప్రభుత్వానికి సమర్పించిన న నివేదిక ప్రకారం.. ఏసీబీ అధికారులు విచారణ పూర్తి చేసి సచివాలయానికి ప్రాసిక్యూషన్ అనుమతి కోసం పంపినప్పుడు తీవ్ర ఆలస్యం జరుగుతోంది. ప్రత్యక్షంగా లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అధికారుల కేసులను కూడా ఏళ్ల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారు. ఆ తర్వాత వాటిని కోర్టు విచారణ దాకా వెళ్లకుండా, నామమాత్రపు శాఖా పరమైన విచారణ లకు బదిలీ చేసి ఏసీబీ కేసులను ఉపసంహరించుకునేలా ఒత్తిడి తెస్తున్నారు. గడిచిన కొన్నేళ్లలో ఏసీబీ విచారణ అనుమతి కోరిన 22 కేసుల్లో ప్రభుత్వం అనుమతి నిరాకరించి, కేసులను ఉపసంహరించుకోవాలని ఆదేశించింది.అవినీతి నిరోధక చట్టం ప్రకారం ఉన్న సెక్షన్ 17ం నిబంధనను ప్రభుత్వ అధికారులు తమకు అనుకూలంగా



వాడుకుంటున్నారు. అయితే దీనిపై అక్టోబర్ 16న స్పందించిన భారత అత్యున్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అధికారిక విధులు నిర్వహించడంలో తీసుకునే నిర్ణయాలకు మాత్రమే సెక్షన్ 17ం రక్షణ కల్పిస్తుంది. లంచం అడగడం లేదా తీసుకోవడం అనేది ఏ రకంగానూ అధికారిక విధి కిందకు రాదు. కాబట్టి రెడ్ హ్యాండెడ్‌గా లంచం తీసుకుంటూ పట్టుబడే అధికారులను విచారించడానికి ఎలాంటి ముందస్తు ప్రభుత్వ అనుమతి అవసరం లేదు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సచివాలయంలో అవినీతి అధికారులను కాపాడుతున్న బలమైన లాబీ కి చెక్ పెట్టాలని ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వ్యవస్థాపకులు ఎం. పద్మనాభరెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మార్గదర్శకాల ప్రకారం, లంచం కేసుల్లో పట్టుబడిన అధికారులపై సెక్షన్ 17ం అనుమతి నెపంతో విచారణను నిలిపివేయకుండా ఏసీబీని నేరుగా ప్రాసిక్యూషన్‌కు అనుమతించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సచివాలయమే అవినీతిపరులకు రక్షణ కవచంగా మారితే సమాజంలోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

## చిల్లర కోసం గొడవ

-మొదటిపేజీ తరువాయి

బస్సు ఎక్కారు. ఆమెతో పాటు ఉన్న బాలుడికి టికెట్ తీసుకోవాలని మహిళా కండక్టర్ సూచించారు. అయితే, మొదట టికెట్ తీసుకోవడానికి ప్రయాణికురాలు నిరాకరించింది. కండక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. అనంతరం బాలుడికి టికెట్ తీసుకునేందుకు అంగీకరించారు. టికెట్ కోసం కండక్టర్?కు ప్రయాణికురాలు డబ్బులు ఇచ్చారు.

**చిల్లర విషయంలో పెరిగిన వివాదం**

టికెట్ ఇచ్చిన కండక్టర్ ప్రయాణికురాలు దిగేటప్పుడు మిగిలిన చిల్లర తీసుకోవాలని సూచించారు. అయితే, ఇప్పుడే చిల్లర ఇవ్వాలని ప్రయాణికురాలు పట్టుబట్టింది. దీంతో మరోసారి వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో మిట్టగూడెం స్టాప్ రావడంతో ఆమె బస్సు దిగేందుకు ప్రయత్నం చేశారు. పరిస్థితి తీవ్రం కావడంతో ప్రయాణికురాలిని అశ్వాపురం పోలీస్? స్టేషన్‌కు తీసుకెళ్లాలని కండక్టర్ నిర్ణయం తీసుకున్నారు.

**కదులుతున్న బస్సు కింద పడి గాయాలు**

బస్సును ముందుకు నడపాలని డ్రైవర్‌కు కండక్టర్ సూచించింది. బస్సు కదులుతున్న సమయంలో ప్రయాణికురాలు కండక్టర్?ను నెట్టివేసినట్లు సమాచారం. దీంతో కండక్టర్ కదులుతున్న బస్సు వెనుక చక్రాల కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆమె కాలికి తీవ్ర గాయాలయ్యాయి.

**మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు**

సమాచారం అందుకున్న వెంటనే బాధితురాలిని 108 అంబులెన్స్‌లో భద్రాచలం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఈ ఘటనకు సంబంధించి ప్రయాణికురాలిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ ఎల్లయ్య తెలిపారు. "మణుగూరు నుంచి భద్రాచలం వెళ్తున్నాం. పూల మార్కెట్?లో మహిళ, వాళ్ల అబ్బాయి బస్సు ఎక్కారు. బాలుడి హాఫ్ టికెట్ కోసం రూ.100 ఇచ్చింది. కండెక్టర్ చిల్లర లేదని చెప్పింది. వాళ్లు గొడవ పడ్డారు. హనుమాన్ ఆలయంవద్ద 10 నిమిషాలు బస్సు ఆపాను. కండెక్టర్ పోలీస్ స్టేషన్‌కు పోదామని చెప్పింది. కొంచెం దూరం వెళ్లాక ప్రయాణికురాలు స్టేషన్ రానని చెప్పింది. బస్సు స్లో అవుతుంటే కండక్టర్‌ను ప్రయాణికురాలు తోసేసింది"

## హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై ఏఐ నిఘా



-మొదటిపేజీ తరువాయి

రాత్రిపూట లారీలు, ట్రక్కులతో వచ్చి తరచూ వ్యర్థాలను పారేస్తున్నారు. గచ్చిబౌలి - నానక్‌రామ్‌గూడ, పెద్దఅంబర్‌పేట్- బాటసింగారం, పటాన్‌చెరు - శంకర్‌పల్లి, అలాగే మేడ్చల్ - షమీర్‌పేట్ మార్గాలలో ఈ సమస్య అధికంగా ఉంది.

**మల్టీ-వయోలేషన్ డిటెక్షన్ సిస్టమ్**

ఔటర్ రింగ్ రోడ్డుపై ట్రాఫిక్‌ను నిర్వహించడానికి సైబరాబాద్ పోలీసులు, హెచ్ఎండీఏ సహకారంతో ఏఐ ఆధారిత 'మల్టీ - వయోలేషన్ డిటెక్షన్ సిస్టమ్?'ను ప్రవేశపెడుతున్నారు. తరచుగా ప్రమాదాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు జరిగే 14 ప్రాంతాలను కవర్ చేస్తూ, శంషాబాద్ నుంచి మేడ్చల్ వరకు 70 కిలోమీటర్ల మేర ఈ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఉల్లంఘనలను గుర్తించి, పరిష్కరించగల సామర్థ్యం ఈ కెమెరాల ముఖ్య లక్షణం. రియల్? టైంలో ఈ-చలాన్లను జారీ చేయడాన్ని సులభతరం చేయడానికి ఉపయోగపడుతుంది.

**నాలుగు కెమెరాలు ఏర్పాటు**

ప్రస్తుతం ఈ వ్యవస్థను బంజారా హిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తోపాటు సైబరాబాద్ కమిషనరేట్‌తో అనుసంధానించారు. ఓ ప్రదేశంలో రోడ్డుకు ఇరువైపులా నాలుగు కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ప్రతి కెమెరా 16 రకాల సంఘటనలు లేదా ఉల్లంఘనలను గుర్తించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అక్రమ వ్యర్థాల డంపింగ్ ఎక్కువగా జరిగే ప్రాంతాలలో, సర్వీస్ రోడ్ల వెంట అలాగే ఇతర వ్యూహాత్మక ప్రదేశాలలో ఇలాంటి కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.

## రైస్ మిల్లర్ల అక్రమాలపై ఉక్కుపాదం

-మొదటిపేజీ తరువాయి



టన్నుల ధాన్యాన్ని సేకరించింది. ఇందులో భాగంగా ఎఫ్‌సీఐకి 59.60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అప్పగించాల్సి ఉంది. అయితే, ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన సన్నలు రకం ధాన్యాన్ని, మిల్లింగ్ కోసం తీసుకున్న కొందరు మిల్లర్లు, ఆ ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకున్నట్లు అధికారుల దర్యాప్తులో గుర్తించారు. ఆ స్థానంలో బయటి రాష్ట్రాల నుంచి తెప్పించిన నాసిరకం, చౌకైన దొడ్డు బియ్యాన్ని ఎఫ్‌సీఐకి పంపి మోసానికి పాల్పడ్డారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ టాస్క్‌ఫోర్స్ బృందాలు రైస్ మిల్లుల్లో నిర్వహించిన తనిఖీల్లో, ఈ అక్రమాలు వెలుగుచూశాయి. మిల్లుల నుంచి సేకరించిన శాంపిళ్లను ల్యాబ్‌కు పంపించగా అవి సన్న రకం బియ్యం కాదని తేలినట్లు అధికారులు స్పష్టం చేశారు.

**మూడు జిల్లాలో 14 మంది అరెస్టు**

నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లోని 16 రైస్ మిల్లులు సన్న రకం కేటాయింపులకు బదులుగా 3,385.820 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని అప్పగించారని దర్యాప్తులో అధికారులు వెల్లడించారు. దీనివల్ల బోనస్ రూపంలోనే ప్రభుత్వానికి రూ.1.69 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తేల్చారు. మరో 45,414 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మళ్లించేందుకు కుట్ర పన్నగా, పౌర సరఫరాల శాఖ అధికారులు సకాలంలో స్పందించి సరఫరాలను నిలిపివేశారు. దీంతో రూ.242 కోట్ల బోనస్ సొమ్ము దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ధాన్యం అక్రమ మళ్లింపు, నమ్మకద్రోహం, కుట్రపూరితంగా ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టడం, వంటి తీవ్రమైన ఆరోపణల ఆధారంగా సీఐడీ అధికారులు రంగంలోకి దిగి మొత్తంగా 14 మందిని అరెస్టు చేశారు. ములుగు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్?ను జాకారం జాతీయ రహదారిపై సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్?లోని జమ్మికుంట సీఐడీ అధికారులు సోదాలు నిర్వహించి, బియ్యం మళ్లింపు వ్యవహారంలో ముగ్గురు కీలక మిల్లర్లను అరెస్ట్ చేశారు. హుజూరాబాద్ వరలక్ష్మి రైస్ మిల్ యజమానిని అదుపులోకి తీసుకున్నారు.

**సివిల్ సప్లైస్ అధికారుల పాత్రపై ఆరా**

ప్రభుత్వాన్నికి బకాయిలు చెల్లించని డిఫాల్టర్ మిల్లర్ల మిల్లులు, యంత్రాలు, రవాణా వాహనాలు, వ్యక్తిగత ఆస్తులను జప్తు చేసేందుకు చట్టపరమైన ప్రక్రియ ప్రారంభించారు. అక్రమార్కుల బ్యాంకు ఖాతాలను నిలిపివేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. గడిచిన పదేళ్లకుపైగా జరిగిన సీఎంఆర్ లావాదేవీలపై సమగ్ర ఆడిట్‌కు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ధాన్యం కేటాయింపులు, కన్వర్షన్ అనుమతుల్లో సివిల్ సప్లైస్ అధికారుల పాత్ర ఉందా అనే కోణంలో సీఐడీ ఆధారాలు సేకరిస్తోంది.

## సంపాదకీయం

# జలసంరక్షణే శ్రీరామరక్ష

నీటిబొట్టును నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు ఎడారే.. ప్రజల బాధ్యతతో పాటు ప్రభుత్వాల చిత్తశుద్ధి అవసరం! ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పు లు తీవ్ర సవాళ్లను విసురుతున్నాయి. ఇందులో ప్రధానంగా భారత్ లాంటి వ్యవసాయ ఆధారిత దేశాలను వణికిస్తున్న అతిపెద్ద సమస్య 'ఎల్‌నినో'. పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కడం వల్ల ఏర్పడే ఈ పరిస్థితి.. మన దేశంలో రుతుపవనాల గమనాన్ని దెబ్బతీసి, తీవ్ర కరవు పరిస్థితులకు, అకాల వర్షాలకు కారణమవుతోంది. దీనివల్ల తాగునీటి ఎద్దడి, సాగునీటి కొరత, ఆహార సంక్షోభం, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఈ విపత్తును ఎదుర్కోవడానికి కేవలం ప్రభుత్వంపైనే భారం వేయకుండా.. ప్రభుత్వ యంత్రాంగం, సామాన్య ప్రజలు సంయుక్తంగా బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకవైపు ఆకాశం నుంచి కురిసిన వర్షపు నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది.. మరోవైపు గొంతు తడుపుకునేందుకు గుక్కెడు నీటి కోసం ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఒకప్పుడు నీటితో కళకళలాడిన చెరువులు నేడు కబ్జాలకు గురవుతున్నాయి. భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. బోర్లు ఎండిపోతున్నాయి. అయినా మన నీటి వినియోగపు అలవాట్లలో ఆశించిన మార్పు రావడం లేదు. ఈ పరిస్థితి ప్రకృతి వైపరీత్యం మాత్రమే కాదు.. మన నిర్లక్ష్యానికి కూడా అద్దం పడుతోంది. నీటి సంక్షోభం ముంచుకొచ్చిన తర్వాత పరిష్కారాల కోసం పరుగులు తీయడం కంటే, నీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే నిజమైన అభివృద్ధి. తగ్గుతున్న జలవనరులు.. పెరుగుతున్న ముప్పు జలం లేనిదే జీవం లేదు. వ్యవసాయం, పరిశ్రమలు, ప్రజారోగ్యం, పర్యావరణం.. ఇలా ప్రతి రంగానికీ నీరే ఆధారం. కానీ పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, భూగర్భజలాల అధిక వినియోగం, చెరువులు కుంటల ఆక్రమణలు, వర్షపు నీటి సంరక్షణలో నిర్లక్ష్యం జలవనరులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయి. పట్టణాల్లో కాంక్రీటు నిర్మాణాలు విస్తరించడంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశాలు తగ్గుతున్నాయి. గ్రామాల్లో సంప్రదాయ జలవనరుల నిర్వహణ బలహీనపడుతున్న ప్రాంతాల్లోనూ నీటి లభ్యత సమస్యగా మారుతోంది. వర్షాలు పడినప్పుడు నీటిని నిల్వ చేసుకోలేక పోవడం, ఎండాకాలంలో నీటి కోసం ఇబ్బందులు పడటం మన జల నిర్వహణలోని లోపాలను స్పష్టం చేస్తున్నాయి. భూమిలోకి చేరుతున్న నీటికంటే బోర్లద్వారా తోడుతున్న నీరు ఎక్కువైతే భూగర్భజలాల మట్టం తగ్గిపోవడం తప్పదు. దీని ప్రభావం తాగునీటి సరఫరాపైనే కాకుండా వ్యవసాయ ఉత్పత్తి, రైతుల ఆదాయం, కుటుంబాల ఆర్థిక పరిస్థితిపైనా పడుతుంది. ప్రతి ఇంటి నుంచే మార్పు మొదలవ్వాలి. నీటి సమస్యను ప్రభుత్వం మాత్రమే పరిష్కరించలేదని, ప్రజలు మాత్రమే పరిష్కరించలేరని గుర్తించాలి. ఇరువురి భాగస్వామ్యం తప్పనిసరి. వర్షాకాలంలో ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీటిని సేకరించి భూమిలోకి ఇంకేలా చేయడానికి ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సేకరణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. నీటి సంరక్షణ అంటే నీటిని తక్కువగా వినియోగించడం మాత్రమే కాదు.. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాలను పెంచడం, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా ఉపయోగించడం కూడా. ప్రభుత్వాల బాధ్యత మరింత కీలకం. జలసంరక్షణలో ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా ఫలితాలు కనిపించే చర్యలు చేపట్టాలి. ముందుగా గ్రామాలు, పట్టణాల్లోని చెరువులు, కుంటలు, కాలువలు, ఇతర సహజ జలవనరులపై సమగ్ర సర్వే నిర్వహించాలి. ఆక్రమణలను చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా తొలగించి, నీరు చేరే మార్గాలను పునరుద్ధరించాలి. అవసరమైన చోట పూడికతీత చేపట్టి, చెరువుల నిల్వ సామర్థ్యాన్ని పెంచాలి. వర్షపు నీరు సహజంగా ప్రవహించే మార్గాలు మూసుకుపోకుండా చర్యలు తీసుకోవాలి. కొత్త భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు అయ్యేలా చూడాలి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల్లో ఈ వ్యవస్థల నిర్వహణను పర్యవేక్షించాలి.ఇంకుడు గుంతలు నిర్మించడం వరకే కాకుండా అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్నది కూడా పరిశీలించాలి. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు తమ పరిధిలోని నీటి లభ్యత, వినియోగం, వృథా, భూగర్భజలాల పరిస్థితిని అంచనా వేసి స్థానిక జల ప్రణాళికలు రూపొందించాలి. తాగునీటి పైపుల లీకేజీలను త్వరగా సరిచేయాలి. నీటి సరఫరాలో జరిగే నష్టాలను తగ్గించాలి. నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాలి. వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని మెరుగుపరచడం అత్యవసరం. రైతులకు బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి సూక్ష్మ సేద్య పద్ధతులపై అవగాహన కల్పించాలి. నేల స్వభావం, వర్షపాతం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా శాస్త్రీయ సలహాలు అందించాలి. అవసరానికి మించి నీటిని పెట్టకుండా పంట అవసరాన్ని బట్టి సాగునీటిని అందించే పద్ధతులను ప్రోత్సహించాలి. చెరువులు, కుంటలు, చిన్న నీటి నిల్వ కేంద్రాలను పునరుద్ధరించి వర్షపు నీటిని వ్యవసాయానికి ఉపయోగపడేలా చేయాలి. రైతులకు సాంకేతిక సహాయం, శిక్షణ, సూక్ష్మ సేద్య పరికరాలకు తగిన ప్రోత్సాహకాలు అందించాలి. మరిన్ని కనుగొనండి వార్తాపత్రిక యాక్సెస్ ప్రాంతీయ వార్తలు సేవ రాష్ట్ర వార్తలు సేవ మురుగునీటిని శుద్ధి చేసి, తాగునీరు అవసరం లేని పారిశ్రామిక, ఇతర పనులకు ఉపయోగించే వ్యవస్థలను పట్టణాల్లో బలోపేతం చేయాలి. జలసంరక్షణకు జవాబుదారీతనం అవసరం ప్రభుత్వాలు పథకాలు ప్రకటించడం, నిధులు కేటాయించడం మాత్రమే సరిపోదు. వాటి అమలును నిరంతరం పర్యవేక్షించాలి. స్థానిక ప్రజలు, రైతు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలను పర్యవేక్షణలో భాగస్వాములను చేయాలి. ఈ రోజు మనం కాపాడే ప్రతి నీటి బొట్టు రేపటి తరాల జీవనానికి భరోసా కావాలి. నీటి కోసం భవిష్యత్తులో యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి రాకుండా ఉండాలంటే, ఈ రోజే జలసంరక్షణకు నడుం బిగించాలి. ప్రభుత్వాలు బాధ్యతతో ముందడుగు వేయాలి.. ప్రజలు భాగస్వాములు కావాలి.. జలసంరక్షణ ప్రతి ఇంటి సంకల్పంగా, ప్రతి గ్రామం లక్ష్యంగా, ప్రతి ప్రభుత్వ వ్యవస్థ కర్తవ్యంగా మారాలి. నీటిని కాపాడుకుందాం.. భవిష్యత్తును నిలబెట్టుకుందాం!

# దేశాన్ని కాపాడుతున్నది యువతనే!



స్టాక్ మార్కెట్‌లో రక్త కన్నీరు ఆగడం లేదు. లక్షల కోట్ల సంపద ఆవిరి అవుతున్నది. గడిచిన రెండున్నరేండ్ల నుంచి మార్కెట్ తిరోగమన దిశలో పయనిస్తున్నది. దేశంలో అప్రజాస్వామిక విధానాల పట్ల జెన్-జీ యువత ఉద్యమిస్తున్నది. నియంతృత్వం మీద పోరాటం చేసే శక్తులు ఇంకా ఉన్నాయని నిరూపించింది. దేశంలోని ప్రజాస్వామ్యాన్ని మాత్రమే కాదు చివరకు మన ఆర్థిక వ్యవస్థను బతికిస్తున్నది కూడా యువతనే. 'విదేశాల్లో అంట్లు తోమి బతుకుతున్నారు' అని యువతను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చులకన చేసి మాట్లాడినా, ప్రశ్నిస్తున్న యువతను 'దిమాగీ నక్సల్స్' అని ప్రధాని నరేంద్ర మోదీ చిన్నచూపు చూస్తున్నా దేశాన్ని ఆర్థికంగా కుంగిపోకుండా నిలబెడుతున్నది యువతనే. ప్రపంచంలో ముడి చమురు ధర 114.22 డాలర్లకు, డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.94.93 చేరుకున్నది. పులి మీద పుట్రలా ఈ రెండు దెబ్బలు సరిపోవు అని విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రెండేండ్లలోనే రూ.5.5 లక్షల కోట్ల నిధులు మన మార్కెట్ నుంచి తరలించుకు వెళ్లారు. ఈ మూడు దెబ్బలతో మన స్టాక్ మార్కెట్ మాత్రమే కాదు, మొత్తం ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి నెలకొన్నది. ఈ స్థితి నుంచి దేశాన్ని ఆర్థికంగా రక్షిస్తున్నది యువతనే.

ప్రపంచంలో అనేక దేశాల్లో ఉద్యోగాలు చేస్తూ తమ సంపాదనను ఇండియాకు పంపిస్తున్న యువత వల్ల విదేశీ మారకద్రవ్యం నిలువలు అడుగంటకుండా గౌరవ ప్రదంగా నిలిచాయి. కరోనా తర్వాత మన దేశంలోని యువత ఉద్యోగ భద్రత లేకపోవడం, భవిష్యత్తు కోసం పొదుపు అనే ఆలోచన చేయడం మొదలు పెట్టారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్(సిప్) ద్వారా నెలనెలా పెద్ద మొత్తంలో యువత ఇన్వెస్ట్ చేస్తున్నారు.

విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్‌లు ఎంత వేగంగా నిధులు తీసుకువెళ్తున్నారో అంతే వేగంగా యువత సిప్ ద్వారా ఆ లోటును భర్తీ చేస్తున్నది. దేశవిదేశాల్లోని యువత ఇప్పుడు ఆదుకోకపోయి ఉంటే దేశం మరింతగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఉండేది. ఇలాంటి యువతకు పాలకులు 'దిమాగీ నక్సల్స్' అని పేరు పెట్టినా, అంట్లు తోమడానికి విదేశాలకు వెళ్తారు అని తిట్టినా దేశాన్ని ఇప్పుడు ఆర్థికంగా ఆదుకుంటున్నది వాళ్లే. క్రూడ్ ఆయిల్ దిగుమతి బిల్లు ఏటా 137 బిలియన్ డాలర్లు, అంటే మన రూపాయల్లో రూ.11.5 లక్షల కోట్లు.

విదేశాల్లో పని చేసే భారతీయులు ఏటా పంపే నిధులు 135.46 బిలియన్ డాలర్లు అంటే రూ.11.4 లక్షల కోట్లు. క్రూడ్ ఆయిల్ బిల్లుకు మనం చెల్లించే నిధులు, విదేశాల నుంచి మన మనవాళ్లు పంపే నిధులు దాదాపు సమానంగా ఉన్నాయి. విదేశీ మారకద్రవ్యం విషయంలో విదేశాల్లో పని చేసే మన వాళ్లు దేశానికి ఈ విధంగా అండగా నిలిచారు.

ఇక సిప్‌ల ద్వారా మన యువత 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.3.5 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. అదే సమయంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్‌లు రూ.1.81 లక్షల కోట్లు దేశం నుంచి తరలించుకుపోయారు. నిరుడు విదేశీ పెట్టుబడిదారులు తరలించిన దాని కన్నా మన వాళ్లు సిప్ ద్వారా ఇన్వెస్ట్ చేసింది దాదాపు రెట్టింపు. అయితే ఇది ఇప్పుడు చాలా వేగంగా రివర్స్ అవుతున్నది. ఈ సెప్టెంబర్‌లో సిప్‌ల ద్వారా రూ.32,490 కోట్ల పెట్టుబడులు వస్తే అదే నెలలో విదేశీ పెట్టుబడి దారులు రూ.44,013 కోట్లు వెనక్కి తీసుకున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఈ అంతరం చాలా వేగంగా పెరిగే అవకాశం ఉన్నది. సిప్‌ల ద్వారా ఇన్వెస్ట్ చేస్తున్నది ఎక్కువగా యువతనే. సిప్‌లపై రెండున్నరేండ్ల నుంచి ఎలాంటి లాభం లేదు. పైగా దాదాపు 25 శాతం వరకు నష్టం వచ్చింది. మార్కెట్లో పరిస్థితి ఇలానే ఉంటే క్రమంగా సిప్‌ల మీద ఆసక్తి తగ్గుతుంది.

విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు గత తొమ్మిదేండ్లలో మన దేశంలో ఎంత మొత్తం ఇన్వెస్ట్ చేశారో, కేవలం రెండేండ్లలో అంత మొత్తం వెనక్కి తీసుకున్నారు. 2015 అక్టోబర్ నుంచి 2024 అక్టోబర్ నాటికి మన మార్కెట్‌లో 63.5 బిలియన్ డాలర్‌ల పెట్టుబడులు వచ్చాయి. 2024 అక్టోబర్ నుంచి 2026 అక్టోబర్ నాటికి 63.6 బిలియన్ డాలర్‌ల పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. ఈ నెల ముగింపునకు ఇంకా వారం రోజుల గడువు ఉన్నది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల నిధుల తరలింపు ఆగడం లేదు. ఇక్కడ కాకపోతే ఇంకెక్కడ పెట్టుబడి పెడతారు అని స్టాక్ మార్కెట్ నిపుణులు ఏడాది క్రితం ఆత్మవిశ్వాసంతో ప్రకటించేవారు. నిధుల తరలింపు ప్రవాహం ఆగకపోవడంతో ఇక్కడ కాక పోతే ఇంకెక్కడ ఇన్వెస్ట్ చేస్తారు అనేవారి మాటల్లో ఇప్పుడు ఆ ఆత్మవిశ్వాసం కనిపించడం లేదు. మన రూపాయల్లో అంటే 2026 అక్టోబర్ నాటికి రూ.5.5 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. ఏఐ సెమీ కండక్టర్ రంగాల్లోకి నిధులు తరలి వెళ్తున్నాయని మొదట నిపుణులు అంచనా వేశారు. ఆ దేశాల్లో ఏఐ బుడగ పేలిపోయినప్పటికీ మన దేశం నుంచి నిధుల ప్రవాహం తరలివెళ్లడం ఆగలేదు. అక్కడ ఏఐ ప్రతికూల పరిస్థితుల్లో మన దేశానికి పెట్టుబడులు తరలి రావాలి. కానీ రావడం కాదు. కనీసం మన దేశం నుంచి నిధులు తరలివెళ్లడం కూడా ఆగలేదు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు మన దేశం నుంచి నిధులు తరలించుకువెళ్లడం గురించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విచిత్రమైన వాదన చేశారు. మన దేశ మార్కెట్ నుంచి సులభంగా నిధులు తరలించుకు వెళ్లే అవకాశం ఉన్నది కాబట్టి విదేశీ సంస్థాగత పెట్టుబడి దారులు నిధులు తలరిస్తున్నారట. దొంగతనాలు ఎందుకు జరుగుతున్నాయి అంటే 'సంపద ఉన్నది కాబట్టి దొంగతనాలు జరుగుతున్నాయి' అని సమర్థించుకున్నట్టుగా ఉన్నది. దేశంలోకి విదేశీ నిధులు రావడం అంటే దేశంలో ఉపాధి అవకాశాలు పెరుగడం. నిధులు తరలివెళ్తున్నాయి అంటే ఉపాధి అవకాశాలకు గండి పడుతున్నదని అనే అర్థం. ఈ విషయం పాలకులు గ్రహించాలి. స్టాక్ మార్కెట్‌లో రక్తపాతాన్ని అడ్డుకోవడానికి, నిధుల తరలింపునకు సరైన కారణాలను కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకోకపోతే, సమస్య పరిష్కారానికి పూనుకోక పోతే, దేశ ఆర్థిక వ్యవస్థ మరింత సంక్షోభంలో పడుతుంది.

# మిషనరీల దృష్టిదోషం అందరికీ సోకింది!

'హిందూత్వ', 'బ్రాహ్మిణిజం', 'సంస్కృత సంప్రదాయం' అనే అంశాలు నేటి చర్చల్లో, వాదనల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. హిందూత్వవాదులతో పాటు వారిని వ్యతిరేకించే సెక్యులరిస్టులు, దళితవాదులు, కమ్యూనిస్టులు అందరూ ఒకే రకమైన ఏకశిలా సదృశ సంస్కృతిని ఊహిస్తూ మాట్లాడటం విశేషం. 'బ్రాహ్మిణిజమే హిందూయిజం, హిందూయిజమే బ్రాహ్మిణిజం' అని బ్రిటిష్ ప్రొటెస్టెంట్ క్రైస్తవ మిషనరీలు నిర్వచించాయి. 'సంస్కృతం అన్ని భారతీయ భాషలకూ తల్లి' అన్నారు. సంస్కృతాన్ని, బ్రాహ్మణులను ప్రభావశీలురుగా చిత్రిస్తూ, ఇతరులను నిష్క్రియాత్మక స్వభావం కలవారిగా చూడటం ఈ క్రైస్తవ దృష్టిలోని లోపం. ఇది భారతీయులను కూడా ఆవహించింది. ఆగ్నేయాసియా అంతటా బ్రాహ్మణులు, కర్మకాండలు, సంస్కృత భాష వర్ధిల్లాయి. అయితే అక్కడి బ్రాహ్మణులు కులాంతర వివాహాలు కూడా చేసుకునేవారు. దేశ కాల పరిస్థితులను బట్టి బ్రాహ్మణ వ్యవస్థ, సంస్కృత సంప్రదాయాలు సౌలభ్యాన్ని, సర్దుబాటు తత్వాన్ని ప్రదర్శించాయి. ప్రాంతీయ భాషల వికాసం తర్వాత సంస్కృత ప్రాధాన్యం పరోక్షంగా మారిందే తప్ప నశించలేదు. స్థానిక భాషలను సంస్కృతం, సంస్కృతాన్ని స్థానిక భాషలు పరస్పరం ప్రభావితం చేసుకున్నాయి. అందుకే, మీమాంస భాష్యకారుడు శబరుడు 'వేదాన్ని అధ్యయనం చేయడానికి మ్లేచ్ఛ భాషల పరిజ్ఞానం కూడా పనికొస్తుంది' అన్నాడు. అలంకార శాస్త్రవేత్త రాజశేఖరుడు సంస్కృతంపై ప్రాకృత భాషల ప్రభావాన్ని ఏనాడో చెప్పాడు. అలాగే సంస్కృతం స్థానిక భాషల్లోకి ఇంకిపోయి వాటిని సంపన్నం చేసింది. కాబట్టి, మాతృభాషల వికాసాన్ని 'సంస్కృత వ్యతిరేకత'గా భావించలేం. ప్రతిదాన్నీ దీఅఅఖుతీఎ రాజూాజూాశీంఱఅశీఅంగా చూసే ఆధునిక దృక్పథం నుంచి బయటపడాలి. బ్రాహ్మణులు మాత్రమే ఆధ్యాత్మికతకు, సంస్కృతికి, జ్ఞానానికి, చదువుకు మారుపేరని... శూద్రులు, బ్రాహ్మణేతరులు భౌతిక శ్రమకు మాత్రమే వారసులని భావించడం పొరపాటు. సంస్కృతం కేవలం పురోహిత ఆధ్యాత్మిక భాష అని, మాతృభాషలు లౌకిక వ్యవహారాలకే పరిమితమైన భాషలని అనుకోవడం కూడా తప్పు. ఇటువంటి అభిప్రాయాలు ఏర్పడటానికి ప్రొటెస్టెంట్ క్రైస్తవ మిషనరీల ధోరణి కారణం. బిషప్ హెన్రీ వైట్ హెడ్ వంటి క్రైస్తవ మిషనరీలు బ్రాహ్మణులను వారి సంస్కృతి, ఆచార వ్యవహారాలను మాత్రమే చూస్తూ, శూద్రుల ఆచారాలను, సంస్కృతిని తక్కువ స్థాయివిగా నిలిపారు. ఈ క్రమంలోనే 'హిందూయిజం' అనే కృత్రిమ సిద్ధాంతాన్ని సృష్టించారు. చైనాలోని కన్ఫ్యూషియస్ సిద్ధాంతం, ఒకే భాష, ఒకే హాన్ జాతి ఆధిపత్యం కేంద్రీకృత రాజ్యానికి పునాదిగా నిలిస్తే, భారతదేశంలో అటువంటి ఏకీకృత జాతీయత లేకపోవడం హిందూత్వవాదులను ఆందోళనకు గురిచేస్తుంటుంది. బ్రాహ్మణుడు, సంస్కృతం హిందూయిజానికి కేంద్రం అని విలియం కేరీ వంటి మిషనరీలు క్రైస్తవ దృక్పథంతో ప్రచారం చేశాయి. బ్రిటిష్ పాలనా సౌలభ్యం కోసం ఐరోపాలోని 'కోడ్ ఆఫ్ లా' తరహాలో విలియం జోన్స్ వంటి వలస అనువాదకులు 'మనుస్మృతి ఆధారిత సంస్కృత సంప్రదాయమే ప్రధాన హిందూమతం' అనే మూస చట్రాన్ని తయారు చేశారు. తమిళనాడులో పనిచేసిన ఫ్రాన్సిస్ జేవియర్, బార్తలోమాయస్ జీగెన్‌బాల్గ్ (17--18 శతాబ్దం) వంటి మిషనరీల లేఖలు... స్థానిక ఆచారాలు ధర్మశాస్త్రాన్ని అనుసరించవని నిరూపిస్తున్నాయి. గ్రామ పంచాయతీల ద్వారానే న్యాయం జరిగేది. కొన్ని కులాల్లో మాతృస్వామ్యం ఆధారంగా ఆస్తి వారసత్వం ఉండేది. క్రైస్తవ మిషనరీలు తమ ఐరోపా నియో--ప్లాటోనిక్ చట్రంలో అద్వైతాన్ని ఒక రకమైన 'సర్వేశ్వరవాదం'గా అర్థం చేసుకున్నాయి. క్రైస్తవ ప్యూరిటానిజం ప్రభావంతో భాగవత లీలల కృష్ణుడి స్థానంలో, మహాభారతంలోని ధీరోదాత్తుడైన, పౌరుషం కలిగిన కృష్ణుడిని సంస్కర్తగా, చరిత్ర పురుషుడిగా బంకించంద్ర చటర్జీ వంటివారు ముందుకు తెచ్చారు. అద్వైతాన్ని పాంథీయిజంగా, వైష్ణవాన్ని 'మ్యాన్లీ గాడ్' భావనగా మార్చి, క్రైస్తవ ప్యూరిటానిజం ప్రభావంతో నిర్మించినదే-- నేటి హిందుత్వ.క్రైస్తవ వలసవాదులు వర్తమానంతో సంబంధంలేని-- సుదూర గతానికి సంబంధించిన--ఒక బ్రాహ్మణిజాన్ని హిందూయిజంగా నిర్వచించారు. ముఖ్యంగా దక్షిణాదిన ఎప్పుడూ ఏకశిలా సంస్కృతి లేదు. సంస్కృత-- వైదిక వ్యవస్థలపై, ఆచారాలపై విమర్శలు వ్యక్తమవుతూ వచ్చాయి. పల్లవ రాజు మహేంద్రవర్మ (7 శ.) 'మత్తవిలాస ప్రహసనం' సంస్కృత నాటకంలోనే బ్రాహ్మణ వైదిక ఆచారాలను, కాపాలిక, బౌద్ధ సన్యాసుల వేషధారణలను, ఆడంబరాలను, నైతిక పతనాన్ని హాస్యస్ఫోరకంగా విమర్శించాడు. తమిళ ప్రాచ్య పండితుడు నీలకంఠ దీక్షిత (17 శ.) 'కలివిడంబనమ్' అనే సంస్కృత గ్రంథంలో ఆధ్యాత్మిక విశ్వాసాలు, పూజాది క్రమాలు, వైదిక కర్మకాండలు వ్యాపారాత్మకంగా ఎలా దిగజారిపోయాయో ఎండగట్టాడు. జగన్నాథ పండితరాయలు (17 శ.) సంస్కృతంలో 'అసఫ్ విలాసము', అలాగే ప్రేమ కవిత్వం రాయడం సంస్కృతంలోని లౌకిక, శృంగార స్వభావాన్ని నిరూపిస్తాయి. అదే కాలంలో, తెలుగులో భక్త రామదాసు, మరాఠీలో తుకారాం, సమర్థ రామదాసు వంటి భక్తకవులు ఆధ్యాత్మిక భావాలను వెల్లివిరియజేశారు. తిరుప్పావైని వేదంగా ఆరాధించేలా చేశారు. దీనిద్వారా సంస్కృతం కేవలం ఆధ్యాత్మిక భాష కాదని, అలాగే ప్రాంతీయ భాషలు కేవలం లౌకికమైనవి కాక, ఆధ్యాత్మిక రచనలకు నిలయాలని స్పష్టమవుతోంది.

దక్షిణాదిన లేదా భారత ఉపఖండంలో 'ఆర్యావర్త సంస్కృతి' ఏకపక్షంగా విస్తరించలేదు. అలాగే ఆర్యావర్తం, ఉత్తరాది అంటే-- సంస్కృతం, బ్రాహ్మణులు మాత్రమే కాదు. బ్రాహ్మణేతర సంస్కృతులు, సంస్కృతేతర భాషలు భారత ఖండ సంస్కృతిని మొత్తంగా ప్రభావితం చేశాయి. దక్షిణాదిలోకి ఉత్తరాది సంస్కృతి మాత్రమే కాదు, ఉత్తరాదిలోకి దక్షిణాది సంస్కృతి కూడా విస్తరించింది (శంకర, రామానుజ, మధ్వ మొదలైన సిద్ధాంతకర్తలు). కాలక్రమేణా భారతదేశాన్ని ఒకే చట్రంలోకి నెట్టడం సాధ్యం కాదని గ్రహించిన అనంతర మిషనరీలు 'తమిళ శైవం' వంటి ద్రవిడ సంప్రదాయాలను కూడా అధ్యయనం చేశాయి. భారతదేశంలో గుప్తులు, చాళుక్యులు, రాష్ట్రకూటులు, పల్లవులు, చోళులు, రాజపుత్రుల పాలనలో సుమారు 900 ఏళ్లు సంస్కృతం ప్రధాన రాజభాషగా వెలిగింది. ఆ తర్వాత వెయ్యి సంవత్సరాలుగా ప్రాంతీయ భాషలే (తెలుగు, తమిళం, కన్నడ, మరాఠీ మొదలైనవి) రాజ్యం చేశాయి. తుకారాం, పోతన, జ్ఞానేశ్వరుడు, కబీర్ వంటి భక్తకవుల వల్ల ఆధ్యాత్మికత కూడా ప్రాంతీయ భాషల ద్వారానే వ్యాపించింది. "భారతదేశంలో ముస్లింల దండయాత్రల వల్లే సంస్కృత భాష, సంస్కృతి క్షీణించాయి" అన్న హిందూత్వవాదుల వాదన తప్పు. ఆగ్నేయాసియా దేశాలలో ముస్లిం దండయాత్రల తాకిడి తక్కువ. సా.శ.200 నుంచి 1350 వరకు సంస్కృతం రాజభాషగా వెలిగినా, 14వ శతాబ్దం నాటికి దాని ఆధిపత్యం తగ్గింది. థేరవాద బౌద్ధమతం ప్రజాదరణ పొందడంతో పాళీ భాష, స్థానిక మాతృభాషలు రాజభాషలుగా మారాయి. సంస్కృతం స్థానంలో స్థానిక భాషలు ఆధిపత్యంలోకి రావడం.. దండయాత్రల వల్ల జరిగింది కాదు. అది కాలక్రమేణా సంస్కృత క్లిష్టతను దాటి, ప్రజల భాషలు బలపడే సహజ సాంస్కృతిక--భాషా పరిణామం. సంస్కృత ఆధిపత్యాన్ని సనాతన సంస్కృత పండితుడు, హరికథా పితామహ ఆదిభట్ల నారాయణదాసు వ్యతిరేకిస్తూ, అచ్చ తెలుగులో కావ్యం రాయడం విశేషం. ఆధునిక అర్థంలో నిశ్చితమైన సరిహద్దులు కలిగిన 'నేషన్--స్టేట్' లేదా 'దేశం' అనే భావన ప్రాచీన కాలంలో మనకు లేదు. విశాలమైన సాంస్కృతిక క్షేత్రంగా మాత్రమే ఉనికిలో ఉండేది. విభిన్న భాషలు, సంస్కృతులు, తెగలు సమ్మిళితమవడానికి ఈ పరిస్థితి దారితీసింది.

# మంచిర్యాల ఎఫ్‌సీఐ డిపోలో స్వచ్ఛతా అభియాన్..






**పరిశుభ్రతతో పాటు రికార్డుల ప్రక్షాళన..**

**మంచిర్యాల,అక్టోబర్25(సూర్యరేఖ)** పరిసరాల పరిశుభ్రతతో పాటు కార్యాలయ నిర్వహణలోనూ క్రమబద్ధతను పెంపొందించే లక్ష్యంతో మంచిర్యాల భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)డిపోలో శనివారం స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, హమాలీ కార్మికులు,భద్రతా సిబ్బంది భాగస్వాములై శ్రమదానం చేశారు.డిపో పరిధిలోని గోదాములు,ధాన్యం నిల్వ ప్రాంతాలు,డ్రైన్లు,ఇతర ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.పరిశుభ్రతను రోజువారీ విధుల్లో భాగంగా పాటించాలని ప్రతిజ్ఞ చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను సక్రమంగా సేకరించి తొలగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

**నిరుపయోగ వస్తువుల తొలగింపుపై దృష్టి..**

డిపోలో వినియోగంలో లేని పాత పరికరాలు,స్క్రాప్ వస్తువులను నిబంధనల ప్రకారం వేలం వేసి తొలగించడం ద్వారా ఖాళీ స్థలాన్ని వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించారు.అదేవిధంగా పాత భౌతిక, డిజిటల్ ఫైళ్లను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా అవసరం లేని రికార్డులను తొలగిస్తూ కార్యాలయ నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు. పరిశుభ్రమైన వాతావరణం,క్రమబద్ధమైన రికార్డుల నిర్వహణ,వ్యర్థాల సమర్థవంతమైన తొలగింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివిజనల్ మేనేజర్,డిపో మేనేజర్,క్వాలిటీ కంట్రోల్ మేనేజర్‌తో పాటు పలువురు ఉద్యోగులు, కార్మికులు,భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో వైభవంగా నాభిశిల (బొడ్డురాయి) పుష్కర 12వ వార్షికోత్సవ వేడుకలు..

**వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,అక్టోబర్25(సూర్యరేఖ)** ఉప్పల్‌లో నాభిశిల(బొడ్డురాయి)పుష్కర12వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో,వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఘన స్వాగతం పలికి,శాలువాతో సత్కరించారు.అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని నాభిశిల(బొడ్డురాయి)కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు ప్రజల్లో ఐక్యత, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, భక్తులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వసతులే లక్ష్యం..

**అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి..**

**కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి**

**14వ వార్డులో రోడ్డు విస్తరణ,సైడ్ డ్రైనేజీ పనుల పరిశీలన..**



**మరిపెడ,అక్టోబర్25 (సూర్యరేఖ)** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి సూచించారు.ఆదివారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని14వ వార్డులో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ,సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీక్షించి,నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అభివృద్ధి పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటంతో పాటు డ్రైనేజీ సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జాటోతు సురేష్,సీనియర్ నాయకుడు గంట్ల రంగారెడ్డి,మేక శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బానోత్ రాంలాల్..

**అక్షిత్ కుటుంబానికి ఆర్థిక చేయూత..**

**ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు..**

**బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి..ఆర్థిక సాయం అందజేత**



**మరిపెడ,అక్టోబర్25(సూర్యరేఖ)** ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే మానవత్వానికి నిజమైన నిదర్శనమని చాటుతూ,అక్షిత్ మృతితో పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి మరిపెడ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బానోత్ రాంలాల్ ఆర్థిక చేయూత అందించారు.మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డుకు చెందిన బోడ హరీష్ కుమారుడు అక్షిత్ కుమార్ ఇటీవల నీటికుంటలో పడి మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.ఈ విషయం తెలుసుకున్న రాంలాల్ బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.చిన్న వయసులోనే అక్షిత్ మృతి చెందడం అత్యంత బాధాకరమని రాంలాల్ ఆవేదన వ్యక్తం చేశారు.కన్నబిడ్డను కోల్పోయిన కుటుంబానికి ఆ బాధ తీరనిదని పేర్కొన్నారు.ఇలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం,వారికి మనోధైర్యాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.ఈ కష్ట సమయంలో కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.బాధిత కుటుంబానికి అండగా నిలిచి..కష్టాల్లో ఉన్నవారికి తోడ్పాటు అందించాలనే మానవీయ దృక్పథంతో రాంలాల్ చేసిన సహాయాన్ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ అఫ్జల్,బోడ రవినాయక్,సయ్యద్ సర్వర్ బాయ్,బోడ మేగ్యా శ్రీను,మనోజ్ కుమార్,ఇస్లావత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ఆదర్శంగా ఆచారంలో తీసుకొంటాం..



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్25 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గంలోని 49వ బూతులో ప్రియతమ నేత దేశ ప్రధాని నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో నేతలు,కార్యకర్తలు పాల్గొని వీక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్,అతిథులుగా పార్టీ సీనియర్ నాయకులూ శివ రత్నం,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి ప్రభుపూజారి,లు పాల్గొని నాయకులతో కలసి వీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సామాన్యుల అసాధారణ విజయాలు,వారి కష్టానికి ప్రతిఫలం,ధైర్యసాహసాలు, సేవా నిరతి,ఇలా దేశ నిర్మాణంలో భాగస్వాములవుతున్న ఎందరో భారతీయుల స్ఫూర్తిదాయక గాథలకు 'మన్ కీ బాత్' అద్దం పడుతోందన్నారు.12ఏళ్లుగా కొనసాగుతున్న139 ఎపిసోడ్లుగా...దేశ ప్రజలతో మమేకమవుతూ వారి విజయాలను దేశానికి పరిచయం చేస్తున్న అపూర్వ వేదిక ఈ మన్ కీ బాత్ కార్యక్రమం అన్నారు.ఈ కార్యక్రమం తిలకించిన వారిలో బిజెపి ఓబీసీ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,గోల్కొండ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శులు నిరంజన్ బాబు,నేతలు మోహన్ గౌడ్,శైలేందర్ యాదవ్,కట్ల అశోక్,గోవర్ధన్,డిజివర్ సింగ్,ఇంద్రసేన రెడ్డి, పాండు,పూర్ణచంద్ర,కట్ట నర్సింగ్ రావు,జగదీష్ యాదవ్,నాగరాజ్ శ్యాంసుందర్ తదితర గోల్కొండ జిల్లా బిజెపి,ఓబీసీ మోర్చా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవనంలోకి మురుగునీరు..

**అధ్వాన్నంగా మారిన కెఎల్‌ఎన్ వై పార్క్ లోని కుంట**

**మురుగునీరు చేరడంతో దుర్వాసన,దోమల వ్యాప్తి**

**పార్కులో నెలకొన్న అనారోగ్యకర వాతావరణం..**

**ఆందోళన వ్యక్తం చేస్తున్న డివిజన్ వాసులు**





**అమీర్ పేట,అక్టోబరు25(సూర్యరేఖ)** సనత్ నగర్ డివిజనులోని కంజర్ల లక్ష్మీనారాయణ యాదవ్ (కెఎల్‌ఎన్ వై)పార్క్ కు ప్రతి రోజూ వందలాది మంది వస్తుంటారు.పచ్చని చెట్ల నడుమ సేద తీరడానికి కొందరు వస్తే,వాకింగ్,జాగింగ్,యోగా వంటివి చేసేందుకు మరికొందరు వస్తుంటారు.ప్లేజోన్ లో పిల్లలు ఆడుకుంటూ ఉంటారు.నిత్యం రద్దీగా ఉండే కెఎల్‌ఎన్ వై పార్కు నిర్వహణలో ఇటీవల నిర్వహణ లోపాలు వెలుగు చూస్తున్నారు. ముఖ్యంగా పార్కులోని కుంట మురుగునీరు చేరి అధ్వాన్నంగా మారింది.నీటిపై పచ్చటి పాకురు వచ్చి దుర్వాసన వ్యాపిస్తోంది.అంతేకాకుండా దోమల బెడద కూడా పెరుగుతోంది.దీంతో పార్కుకు వచ్చేవారే కాకుండా పార్క్ పరిసరాల్లో నివాసం ఉండేవారు కూడా ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు.కేవలం కుంట కారణంగా పార్కంతట అనారోగ్యకర వాతావరణం ఏర్పడిందని పార్కుకు వస్తున్న పలువురు పేర్కొంటున్నారు.సమస్య పెద్దది కాకముందే కుంటలోకి మురుగునీరు చేరకుండా చూడాలని డివిజన్ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జిహెచ్‌ఎంసీ అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు సత్వర పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

**కుంటలో స్వచ్ఛమైన నీటిని నింపాలి..**
**ముప్పార్సి రాజశేఖర్**

మురుగునీరు,వ్యర్థాలు చేరి అపరిశుభ్రంగా మారిన కెఎల్‌ఎన్ వై పార్కులోని కుంటను పరిశుభ్రం చేసి స్వచ్ఛమైన నీటిని నింపాలి..తద్వారా పార్కుకు వచ్చే వారితో పాటు స్థానికుల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించాలి.

## గ్యార్వీ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**అమీర్ పేట,అక్టోబర్25(సూర్యరేఖ)** బేగంపేట డివిజన్ పరిధిలోని దేవిడిలో గ్యార్వీ వేడుకలు జరిగాయి.ఆదివారం జరిగిన ఈ వేడుకలకు సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య ఆహ్వానితులుగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు టి.శ్రీహరి,శేఖర్,ఆరీఫ్,అఖిల్ తో పాటు నిర్వాహకులు అఫ్జల్,జావీద్,పాషా,ప్రవీణ్ తదితరులున్నారు.

## పరమేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తుమ్మల రాజేందర్ రెడ్డి

**-ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయించి జ్ఞాపిక అందజేసిన తుమ్మల రాజేందర్ రెడ్డి**



**ఉప్పల్,అక్టోబర్25(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, సాయిరామ్ కాలనీ అధ్యక్షుడు తుమ్మల రాజేందర్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి,కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు.అనంతరం ఆయనకు జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.పరమేశ్వర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజలకు,పార్టీకి మరిన్ని సేవలు అందించాలని తుమ్మల రాజేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

# హైదర్‌గూడలో మన్ కీ బాత్ వీక్షణ..

స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలి:

మోదీ బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి నివాసంలో కార్యక్రమం..



**రాజేంద్రనగర్,అక్టోబర్25(సూర్యరేఖ)** భారత ప్రధాని నరేంద్రమోదీ నిర్వహించిన మన్ కీ బాత్139వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని హైదర్‌గూడ డివిజన్ పరిధిలోని బూత్ నంబర్ 239,శివనగర్ కాలనీలో బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి నివాసంలో వీక్షించారు.ఈ సందర్భంగా మన్ కీబాత్ కార్యక్రమానికి 12ఏళ్లు పూర్తయిన విషయాన్ని మోదీ ప్రస్తావించారు.ఈ కార్యక్రమం ద్వారా సామాన్య ప్రజల శ్రమ,ధైర్యం,సేవాభావం,విజయాలను దేశ ప్రజలకు పరిచయం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. పంజాబ్‌లో ఖేతీ విరాసత్ మిషన్ సంస్థ నవ్-త్రింజన్ కార్యక్రమం ద్వారా రసాయనాలు లేకుండా సహజ పత్తి సాగును ప్రోత్సహిస్తూ మహిళలకు చేనేతలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని వివరించారు.ఉత్తరాఖండ్‌లోని టెహ్రీ గఢ్వాల్ ప్రాంతంలో హేవల్ నదిని కాపాడేందుకు గ్రామస్థులు,అధికారులు కలిసి వర్షపు నీటిని నిల్వ చేయడం,మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టడంతో నది,సహజ నీటి వనరులకు తిరిగి జీవం వచ్చిందని పేర్కొన్నారు.అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించే ఐక్యతా పరుగులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈశాన్య భారతదేశంలో చిరుధాన్యాల సాగు,వినియోగం మళ్లీ పెరుగుతున్న విషయాన్ని ప్రస్తావించారు.స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం,ప్రకృతిని కాపాడడం, సంప్రదాయాలను నిలబెట్టడం,భారతీయుల ప్రతిభను గుర్తించడం ఈ కార్యక్రమం ద్వారా ఇచ్చిన ముఖ్యసందేశాలని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఇన్‌చార్జి బొక్క బాల్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయ కార్యదర్శి సాబాధ విజయ్ కుమార్,గోనె శ్రీకాంత్ రెడ్డి,పలుగు చెరువు నరేందర్,కాడెం మల్లేష్,భూపాల్ ముదిరాజ్,ఎన్.సోమనాథ్ రెడ్డి,మనోజ్, తరుణ్,విశాల్, శ్యామ్ బజాజ్,రామ్ చరణ్,కాకులారం కృష్ణ,కిట్టు,మహేష్ చారి,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీలో వర్గపోరు..కమలంలో కల్లోలం

గుజ్జుల వర్సెస్ గొట్టిముక్కల

సుల్తానాబాద్ లో పోటాపోటీగా సమావేశాలు

అయోమయంలో కార్యకర్తలు..



**సుల్తానాబాద్,అక్టోబర్25(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో బీజేపీ పరిస్థితి రోజు రోజుకు వివాదాస్పదంగా మారుతున్నది.నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో వర్గ పోరు మరింత పెరుగుతూ వస్తున్నది.పార్టీలో ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరిస్తుండటంతో నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు.సంస్థాగతంగా పార్టీ బలపడేందుకు అధిష్టానం తీవ్రంగా శ్రమిస్తున్న సందర్భంలో స్థానికంగా నాయకుల మధ్య సమన్వయం లేక పోవడంతో కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్సెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల సురేష్ రెడ్డి వర్గాల మధ్య రోజు రోజుకూ సమన్వయం లేకుండా పోతోంది.ఎవరికి వారే పోటాపోటీగా సమావేశాలు,నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు నిర్వహించే కార్యక్రమాలను ఇరు వర్గాల కార్యకర్తలు ఎవరికి వారే వేర్వేరుగా చేసుకుంటున్నారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో గెలుపొంది బీజేపీ జెండా ఎగుర వేయాలని ఆ పార్టీ అగ్రనేతలు తహతహలాడుతున్న తరుణంలో స్థానిక నేతల మధ్య సమన్వయం కొరవడుతోంది.

**ఎవరికి వారే అన్నట్లు...**

నియోజకవర్గంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎవరికి వారుగా చెట్టుకొకరు,పుట్టకొకరు అన్నట్లుగా ఉన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి,రాష్ట్ర నాయకులు గొట్టుముక్కల సురేష్ రెడ్డి లు వేర్వేరు వర్గాలుగా కొనసాగుతున్నారు.అయితే పెద్దపల్లి నియోజకవర్గంలో పార్టీ మండల,పట్టణ అధ్యక్షులంతా గుజ్జుల వర్గానికే చెందిన వారు కావడంతో గుజ్జులను బలాన్ని చేకూర్చితోంది.ఇక గొట్టిముక్కల సురేష్ రెడ్డి వర్గంలో ఉన్న మండల కమిటీ అధ్యక్షులు ఒంటెద్దు పోకడలకు పోతుండం తో కార్యకర్తలు నిరాశ చెందుతున్నారు.గుజ్జుల వర్గానికి చెందిన సుల్తానాబాద్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు,అలాగే గొట్టిముక్కల వర్గానికి చెందిన బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్,లు ఆధిపత్యం కోసం ఎవరికి వారే వేర్వేరుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల రైతుల విద్యుత్ సమస్యలపై కేంద్రం ఎవరికి వారే నిరసన కార్యక్రమాలు చేసారు.ముఖ్యంగా సుల్తానాబాద్ లో బీజేపీ పార్టీ సమావేశాలు,నిరసన కార్యక్రమాలను ఎవరికి వారే నిర్వహిస్తూ పోటాపోటీగా ప్రెస్ మీట్లు పెట్టి ఆధిపత్యం ప్రదర్శించుకుంటున్నారు.బీజేపీ నేతల వర్గపోరుతో కార్యకర్తలు సతమతం అవుతున్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 'సుల్తానాబాద్ ప్యాక్స్' అగ్రస్థానం..

79మార్కులతో రికార్డు ప్రతిభ..



**సుల్తానాబాద్, అక్టోబర్25(సూర్యరేఖ)** ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల,పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో విస్తరించి ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పనితీరుపై నిర్వహించిన మూల్యాంకనంలో సుల్తానాబాద్ ప్యాక్స్79 మార్కులు సాధించి, జిల్లాలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచిందని ప్యాక్స్ పాలకవర్గం తెలిపింది.రైతులకు సకాలంలో రుణాలు అందించడం,ఎరువులు మరియు విత్తనాల సరఫరాను సమర్థవంతంగా నిర్వహించడం,ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టడం, వ్యాపార వైవిధ్యీకరణ రుణాలు తిరిగి రాబట్టడంలో ప్రతిభ చూపడంతో పాటు డిజిటలైజేషన్ మరియు ఉత్తమ నిర్వహణ ప్రమాణాలు పాటించినందుకు గాను సుల్తానాబాద్ ప్యాక్స్‌కు ఈ79మార్కులు దక్కాయి.ఈ సందర్భంగా పి.ఐ.సి.ఛైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ...ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని ప్యాక్స్‌ల కంటే సుల్తానాబాద్ ప్యాక్స్ 79మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని,రైతు సోదరుల నమ్మకం, పాలక వర్గ సభ్యుల సహకారం మరియు సంఘ సిబ్బంది నిరంతర శ్రమ వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని,మున్ముందు కూడా రైతులకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామనీ ఈ విజయం పట్ల సంఘ సభ్యులు,స్థానిక రైతులు మరియు పాలకవర్గం హర్షం వ్యక్తం చేశారు.సంఘం అభివృద్ధికి సహకరించిన అధికారులు,సిబ్బంది,రైతు సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తండాల అభివృద్ధికి పెద్దపీట..ప్రజలకు మెరుగైన వసతులు

మూడు తండాల్లో సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నాగల్ గిద్ద,అక్టోబర్25 (సూర్యరేఖ)** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ, ప్రజలకు అవసరమైన వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.ఆదివారం నాగల్ గిద్ద మండల పరిధిలోని మేఘతాండ,కుంభతాండ, కారబరి తాండల్లో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు.అనంతరం కిషన్ నాయక్ తాండలో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**గ్రామాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు.ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. అలాగే అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ,సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విట్టల్ రావు,పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ అంజిరెడ్డి, సర్పంచులు రాజు,హాట్టీ సింగ్,రమావత్ సంతోష్, కవిత,నారాయణజాదవ్, నాగమ్మ, పండరి,కాంగ్రెస్ నాయకులు మనోహర్ పటేల్,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్‌లో మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం..

కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,అక్టోబర్25(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.భగయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో హెచ్ఎండీఏ లేఅవుట్ పరిధిలోని గెలాక్సీ కాల్టన్ హిల్ అపార్ట్‌మెంట్స్ ,కాలభైరవస్వామి టెంపుల్ రోడ్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై నివాసితులకు అవగాహన కల్పించారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని,రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొని, ప్రజాస్వామ్యంలో తమ భాగస్వామ్యాన్ని నిర్ధారించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భగాయత్ నివాసితులు,పట్టభద్రులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటీనగర్ డివిజన్‌లో రూ.2.07కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ..

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం,అక్టోబర్25(సూర్యరేఖ)** హెచ్ఎంటీనగర్ డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో ముందడుగు పడింది.డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో మొత్తం రూ.2కోట్ల7లక్షల వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ రోడ్లు,డ్రైనేజీ, వర్షపు నీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు సాయిజెన్ శేఖర్‌తో కలిసి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. వివిధ కాలనీల్లో అభివృద్ధి పనులు ఇందిరానగర్‌లోని లెఫ్ట్ వీధులు 2,3,4,5,7లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.49.80లక్షలు కేటాయించారు.జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద డ్రైనేజీ, వర్షపు నీటి పైప్‌లైన్ పనుల కోసం రూ.70.20 లక్షలు వెచ్చించనున్నారు. సరస్వతీనగర్‌లోని మెయిన్ రోడ్డు నుంచి హెచ్ఎంటీ నగర్ స్ట్రీట్ నంబర్ 5వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.39.40లక్షలు కేటాయించారు.బాపూజీనగర్‌లోని రోడ్లు1,2లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.49.80 లక్షలతో పనులు చేపట్టనున్నారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ఆయా కాలనీల్లో రహదారుల సౌకర్యం మెరుగుపడటంతో పాటు డ్రైనేజీ,వర్షపు నీటి నిర్వహణ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉంది.ఈ కార్యక్రమంలో ఏఈ సూరజ్, వర్క్ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్,సంబంధిత కాలనీల ప్రజలు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల హక్కుల కోసం ‘చలో హాస్టల్ బాట’

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి నాణ్యమైన భోజనం అందించాలి..

నిర్లక్ష్యంగా వ్యవహరించే వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి టీఎస్ఎస్ఓ అధ్యక్షుడు ఎం.లక్ష్మీనివాస్



**రాజేంద్రనగర్,అక్టోబర్25 (సూర్యరేఖ)** తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి ‘చలో హాస్టల్ బాట’ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు టీఎస్ఎస్ఓ అధ్యక్షుడు ఎం.లక్ష్మీనివాస్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం నిధులు కేటాయిస్తూ,హాస్టళ్లలో నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశిస్తున్నప్పటికీ,కొన్ని హాస్టళ్లలో నిబంధనల ప్రకారం భోజనం అందడం లేదనే ఫిర్యాదులు తమ దృష్టికి వస్తున్నాయని పేర్కొన్నారు.విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం,మెనూ ప్రకారం భోజనం పెట్టకపోవడం వంటి సమస్యలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు,సరుకులు సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థులకు అందాల్సిన సౌకర్యాలను సక్రమంగా కల్పించని వార్డెన్లు,ఇతర బాధ్యులపై విచారణ జరిపి,తప్పులు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం,పరిశుభ్రమైన తాగునీరు,ఆరోగ్యకరమైన వాతావరణం,మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కులకు భంగం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని,హాస్టళ్లలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే ‘చలో హాస్టల్ బాట’ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.విద్యార్థుల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని,హాస్టళ్లలో జరుగుతున్న అక్రమాలు,అవకతవకలపై అందే ఫిర్యాదులను పరిశీలించి,ఆధారాలతో సంబంధిత అధికారులకు ఫిర్యాదులు అందజేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఎం.లక్ష్మీనివాస్ స్పష్టం చేశారు.

## పట్టభద్రుల ఓటు నమోదు సమగ్రంగా చేపట్టాలి..

అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించాలి..

బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు కొలన్ సుభాష్ రెడ్డి పిలుపు





**రాజేంద్రనగర్,అక్టోబర్ 25 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రాజేంద్రనగర్--అత్తాపూర్ సర్కిల్ ఇన్‌చార్జి కొలన్ సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు.సీనియర్ నాయకులు డి.రమేష్ ముదిరాజ్,జె.చిత్తారితో కలిసి ఆయన ఈ సూచనలు చేశారు.కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్,ల ఆధ్వర్యంలో బాబుల్ రెడ్డి నగర్‌లోని వెంకటేష్ కార్యాలయంలో నిర్వహించిన పట్టభద్రుల ఓటు నమోదు అవగాహన కార్యక్రమానికి కొలన్ సుభాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరూ ఓటు నమోదు చేసుకునే అవకాశాన్ని కోల్పోకుండా బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ప్రతి కాలనీకి ప్రత్యేక నాయకులను నియమించి ఓటరు నమోదు ప్రక్రియను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.మైలార్‌దేవ్‌పల్లి,కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జీవన్ దాస్,ఏ.సూర్యం,మైసిరెడ్డి,బండ రాజేష్ యాదవ్,చిత్తారి వాసుబాబు,మహిళా నాయకురాలు లక్ష్మీ,రాజ్ బాలరాజ్ యాదవ్,కొంపల్లి జగదీష్,చిరంజీవి,భాస్కర్,వెంకట్ రమణ,అనిల్, సరిత, మహేష్, మహేందర్ ముదిరాజ్,సునీల్,మోహన్, రామస్వామి, రాజ్ కుమార్,శేఖర్ ముదిరాజ్, శివారెడ్డి,శివ ముదిరాజ్,శ్రీకాంత్ రెడ్డి, అశోక్,మల్లేష్,ఆర్.కుమార్, సంతు,సెహద్రి నరేష్,శ్రీకాంత్ చారి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి..

నీరు,విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి..

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్,అక్టోబర్25(సూర్యరేఖ)** ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సూచించారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఎల్‌నినో ప్రభావం, దానిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.తెలంగాణతో పాటు ప్రపంచవ్యాప్తంగా 81కు పైగా దేశాలు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొంటే విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉందని,అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా విద్యుత్‌ను పొదుపు చేయాలని కోరారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు.

**ప్రతిపౌరుడి బాధ్యతే కీలకం..**

నీరు,విద్యుత్ వంటి సహజ వనరులను పొదుపుగా వినియోగిస్తూ ఎల్‌నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కోవాలని అంతటి అన్నయ్యగౌడ్ పిలుపునిచ్చారు.ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా ప్రభుత్వానికి సహకరించి,ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## అర్హులైన పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి..

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అవగాహన కార్యక్రమం..

10వ వార్డులో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి



**మరిపెడ,అక్టోబర్25(సూర్యరేఖ)**నున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని10వ వార్డులో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ...పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవడం ముఖ్యమన్నారు.డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదు ప్రక్రియపై నిర్లక్ష్యం చేయకుండా,అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హత కలిగిన పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని,ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని శ్రీపాల్ రెడ్డి కోరారు.తమ పరిధిలోని ఇతర అర్హులైన పట్టభద్రులకు కూడా ఓటరు నమోదు గురించి తెలియజేసి ,నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్,కిరణ్, తరుణ్,రాజ్ కుమార్,సందీప్, వికాస్,రాజా,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు వెళ్తూ బోడుమల్లు వద్ద ధాన్యం హమాలీలతో ముచ్చటించిన మంత్రి తుమ్మల గోదావరి జలాలతో ధాన్యం దిగుబడి బాగుంది మీకు రుణపడి ఉంటాం..

మంత్రి తుమ్మలతో హమాలీలు



**ఖమ్మం,అక్టోబర్ 25 (సూర్యరేఖ):** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం మధ్యాహ్నం కల్లూరు వెళ్తూ మార్గమధ్యంలో బోడుమల్లు వద్ద ధాన్యం కాటా వేస్తున్న హమాలీలతో ముచ్చటించారు.ధాన్యం దిగుబడి ఎలా ఉంది? రేటు ఎంత పలుకుతోంది? ఈ ప్రాంతంలో వరి పంట సాగు ఎలా ఉందని మంత్రి తుమ్మల హమాలీలను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ,మంత్రి తుమ్మల ముందుచూపుతో గోదావరి జలాలు అందుబాటులోకి రావడంతో తమ మండలంలో వరి సాగు విస్తారంగా జరిగిందని హమాలీలు తెలిపారు.గోదావరి జలాల వల్ల ఈ ప్రాంతంలో వరి పంటకు నీటి ఎద్దడి లేకుండా సాగు జరిగిందని,ధాన్యం దిగుబడి బాగా వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.“మీరిచ్చిన గోదావరి జలాల దయతో ధాన్యం దిగుబడి బాగా వచ్చింది.మీకు రుణపడి ఉంటాం” అని హమాలీలు మంత్రి తుమ్మలతో ఆనందంగా చెప్పారు.మార్గమధ్యంలో మంత్రి తుమ్మల కారు ఆపి తమతో మాట్లాడటంతో ధాన్యం హమాలీల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## బీజేవైఎం మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా యెల్లు హేమంత్ రెడ్డి

హేమంత్ రెడ్డిని సత్కరించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్





**రామంతపూర్,అక్టోబర్25( )**భారతీయ జనతా యువమోర్చా(బీజేవైఎం) మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన యెల్లు హేమంత్ రెడ్డిని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా అభినందించారు.ఈ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన హేమంత్ రెడ్డిని నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హేమంత్ రెడ్డి మాట్లాడుతూ...తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు,సమాజ సేవలో నిరంతరం పాల్గొంటానని తెలిపారు.తనను అభినందించిన నాయకులకు,నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి శ్రీనివాస్, ధర్మరాజినికర్ రెడ్డి,యెల్లు శశిధర్ రెడ్డి,కొడిచింతల ఉదయ్ కుమార్,కట్ట విఘ్నేష్ రెడ్డి,ఉకంటి జయప్రకాశ్ రెడ్డి,కావలి బాలాజీ,రవీష్,శ్రీకాంత్, ప్రేమ్,సీహెచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు



**చిలుకానగర్,అక్టోబర్25(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను చిలుకానగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ డివిజన్ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా30 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి మందముల పరమేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.అనంతరం హిందూ,ముస్లిం,క్రైస్తవ మత పెద్దలు పరమేశ్వర్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించి,ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల సమక్షంలో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన,కల్లూరు సీనియర్ జర్నలిస్టు..



**ఖమ్మం,అక్టోబర్26(సూర్యరేఖ)** కల్లూరు మెయిన్ రోడ్డులోని వికేఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ షేక్ మున్నాఫ్ కుమార్తె షేక్ ఆసిఫ్ అలీ--షేక్ అర్ఫియాల వివాహ వేడుక వైభవంగా జరిగింది.ఈ శుభకార్యానికి కల్లూరు మండల సీనియర్ జర్నలిస్టులు వేము రాంబాబు, గంగుల గోపి,రాథోడ్ శ్రీనివాస్,కాకిత రామారావు, బొల్లం రామారావు,నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.నూతన దంపతులకు తమ హృదయపూర్వక దీవెనలు అందజేశారు.ఈ వేడుకలోపలువురు ప్రజాప్రతినిధులు,ఇరువర్గాల కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

**పట్టభద్రుల ఓటు నమోదు నుంచి పోలింగ్ వరకు అప్రమత్తంగా ఉండాలి..**

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..**

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**





**ఖమ్మం,అక్టోబర్25(సూర్యరేఖ)**కల్లూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పిలుపునిచ్చారు.పట్టభద్రుల ఓటు హక్కు అత్యంత కీలకమని,అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు అయ్యేలా నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా క్షేత్రస్థాయిలో ప్రజలను కలుస్తూ,ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు.

**హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సండ్ర వెంకటవీరయ్య విమర్శించారు. నిరుద్యోగ భృతి,ఉద్యోగ నోటిఫికేషన్లు,మహిళలకు స్కూటీల పంపిణీ వంటి హామీలపై యువత, మహిళల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. రైతులకు సాగునీటి సమస్యలు,నాణ్యమైన విద్యుత్ కొరత,గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు కొనసాగుతున్నాయని విమర్శించారు.కళ్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం హామీ అమలుపై కూడా ప్రజల్లో ప్రశ్నలు ఉన్నాయని అన్నారు. అభివృద్ధి పనులు మందగించాయని,సంక్షేమ పథకాల అమలులో జాప్యం జరుగుతోందని ఆరోపించారు.రైతులు,యువత,నిరుద్యోగులు, మహిళలు ప్రభుత్వ తీరుపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.

**పెరిగిన నిత్యావసరాల ధరలు..ఉద్యోగులకు తప్పని ఇబ్బందులు**

నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సండ్ర అన్నారు.బియ్యం ధరలు పెరగడం కుటుంబాల ఆర్థిక భారాన్ని మరింత పెంచుతోందని పేర్కొన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.

**పట్టభద్రుల ఓటే విజయానికి కీలకం..**

ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవాలని సండ్ర వెంకటవీరయ్య సూచించారు. అర్హులైన పట్టభద్రులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించాలని, ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ హామీలు,నిరుద్యోగ సమస్యలు,ఉద్యోగుల ఇబ్బందులు,రైతుల కష్టాలు,పెరుగుతున్న ధరలు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతీఒక్కరు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్ పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు,పుర కౌన్సిలర్లు,పెడకంటి రామకృష్ణ,కనపర్తి శ్యామల రాజ్ కుమార్,ఇస్మాయిల్,ఇంతియాజ్,దార్ల నరసింహారావు,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 139వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన

**బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్రమోదీ సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..**



**రాజేంద్రనగర్,అక్టోబర్25(సూర్యరేఖ)** ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్వహించిన 139వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు రఘుమారెడ్డి నివాసంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు వీక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై.శ్రీధర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని నాయకులు ఆసక్తిగా వీక్షించారు.దేశాభివృద్ధి,సామాజిక బాధ్యత,ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రధానమంత్రి అందించే సందేశాలు ప్రజలకు స్ఫూర్తినిస్తాయని నాయకులు పేర్కొన్నారు.ప్రధానమంత్రి ప్రస్తావించే ప్రజా ప్రయోజన కార్యక్రమాలు,సామాజిక సేవా కార్యక్రమాలు,దేశ ప్రగతికి సంబంధించిన విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు.మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న మంచి పనులు,సామాజిక మార్పునకు కృషి చేస్తున్న వ్యక్తులు,సంస్థల సేవలు ప్రజలకు పరిచయం అవుతున్నాయని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల ఆలోచనలను పెంపొందించడంతో పాటు దేశం పట్ల బాధ్యతాభావాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు రఘుమారెడ్డి,గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై.శ్రీధర్,డివిజన్ మాజీ అధ్యక్షుడు జి.బాబురావు,సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్,గాజుల రవి,నర్సింహా,జ్ఞానేశ్వర్, ఈ.వేణుగోపాల్,కప్పే శశిధర్,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

**జనసేన నాయకులు మీసాల శ్రీనివాసరావు.**



**కామారెడ్డి,అక్టోబర్25(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ మీసాల శ్రీనివాసరావు అన్నారు.హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,నిరంతరం ప్రజా సమస్యలపై జనసేన పార్టీ పోరాడాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన జనసేన పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆయన అన్నారు.అమలు కానీ హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వాన్ని దించేదాకా పోరాటం చేయాలని మీసాల శ్రీనివాసరావు అన్నారు.సామాజిక న్యాయం ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు ఒక జనసేన పార్టీతోనే సాధ్యమవుతుందని మీసాల శ్రీనివాసరావు అన్నారు.రాబోయే ప్రతి ఎన్నిక ప్రతిష్టాత్మకంగా తీసుకొని జనసైనికులు సైనికులుగా పనిచేసే జనసేన పార్టీ అభ్యర్థులకు గెలుపునకు కృషి చేయాలని ఆయన అన్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా అసంతృప్తితో ఉన్న వివిధ పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులను పార్టీలోకి చేర్చుకోవాలని ఆయన జన సేన పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ 2028లో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.నిరుద్యోగ భృతి,ఉద్యోగ నోటిఫికేషన్లు, మహిళలకు స్కూటీల పంపిణీ వంటి హామీలపై యువత,మహిళల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు.రైతులకు సాగునీటి సమస్యలు, నాణ్యమైన విద్యుత్ కొరత,గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు కొనసాగుతున్నాయని విమర్శించారు. కళ్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం హామీ అమలుపై కూడా ప్రజల్లో ప్రశ్నలు ఉన్నాయని అన్నారు.

## ధాన్యం హమాలీలతో మంత్రి తుమ్మల ముచ్చట్లు..

**గోదావరి జలాలతో వరి దిగుబడి బాగుంది మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన హమాలీలు**



**ఖమ్మం,అక్టోబర్25 (సూర్యరేఖ):** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కల్లూరు మున్సిపాలిటీకి వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలోని బోడుమల్లు వద్ద ధాన్యం కాటా వేస్తున్న హమాలీలతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో వరిపంట సాగు ఎలా ఉంది? ధాన్యం దిగుబడి ఎంత వచ్చింది? ధరలు ఎలా ఉన్నాయి.? అని మంత్రి వారిని అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ, ముందుచూపుతో గోదావరి జలాలను అందుబాటులోకి తీసుకురావడం వల్ల తమ మండలంలో వరి సాగు విస్తారంగా జరిగిందని హమాలీలు తెలిపారు. మంత్రి అందించిన గోదావరి జలాల వల్ల ఈ ప్రాంతంలో వరి పంటకు నీటి ఎద్దడి లేకుండా పంట దిగుబడి బాగా వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. “మీరు అందించిన గోదావరి జలాల దయతో ధాన్యం దిగుబడి బాగా వచ్చింది. మీకు రుణపడి ఉంటాం” అని హమాలీలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మార్గమధ్యంలో మంత్రి తన వాహనాన్ని ఆపి తమతో మాట్లాడటం పట్ల హమాలీలు సంతోషం వ్యక్తం చేశారు.

## విజయదశమి సందర్భంగా అత్తాపూర్‌లో ఆర్ఎస్ఎస్ ర్యాలీ..క్రమశిక్షణతో కదం తొక్కిన స్వయంసేవకులు



**రాజేంద్రనగర్,అక్టోబర్ 25(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని అత్తాపూర్‌లో విజయదశమి సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్)ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రమశిక్షణతో ర్యాలీలో ముందుకు సాగారు.దసరా పండుగ ప్రాధాన్యతను చాటుతూ సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈర్యాలీ ద్వారా సమాజంలో ఐక్యత ,క్రమశిక్షణ,దేశభక్తి భావాలను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వాహకులు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు, సామాజిక సేవా కార్యక్రమాల ప్రాధాన్యతను చాటారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ డివిజన్ లో గ్రాడ్యుయేట్ల ఓటర్ల నమోదు..



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్25(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధి గుడిమల్కాపూర్ డివిజన్ లోని మోహిని ఫంక్షన్ హాల్ ప్రాంతంలో భారత రాష్ట్ర సమితి పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్,రంగారెడ్డి,మహబూబ్ నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం గుడిమల్కాపూర్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు అంబటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రతి ఒక్క విద్యావంతుడు వారి వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఓటును నమోదు తప్పకుండా చేసుకోవాలని కోరారు.దాదాపు100కు పైగా ఆన్లైన్ ఎన్రోల్మెంట్ చేయడం జరిగింది.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులంతా ఈ నమోదు ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు శివరాత్రి రాములు, సత్యనారాయణగౌడ్,గున్నల రంగారెడ్డి,సత్యనారాయణ పటేల్,పల్లపు తిరుపతి,అల్లేపు అరవింద్ తదితర నాయకులు సహకారం అందించారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

## పంట మార్పిడిని ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

గురజకుంట గ్రామంలో 58మంది రైతులకు ఉద్యానశాఖ రాయితీలు..

ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు..

షబ్బీర్ అలీ



**కామారెడ్డి,అక్టోబర్25(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండలం గురజకుంట గ్రామంలో పంట మార్పిడి చేపట్టి కూరగాయల సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా ప్రత్యేక రాయితీలు అందిస్తోంది.ఇందులో భాగంగా కూరగాయల సాగుకు ఎకరాకు రూ.9,600, మల్చింగ్ విధానం కోసం ఎకరాకు రూ.8,000 చొప్పున మొత్తం రూ.17,600 వరకు రాయితీ అందించనున్నట్లు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు.గురజకుంట గ్రామానికి చెందిన 58మంది రైతులకు ఈ పథకం కింద సుమారు రూ.4లక్షల మేర ప్రభుత్వం నుంచి రాయితీలు మంజూరయ్యాయి.రాయితీలతో లబ్ధి పొందిన రైతులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయశాఖ మంత్రికి,రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ...రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు.రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.

**రైతులకు పెట్టుబడి భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం..**

రైతులు సాగు ప్రారంభించే సమయంలో ఎదుర్కొనే పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం వివిధ రకాల ప్రోత్సాహకాలను అందిస్తోందని షబ్బీర్ అలీ అన్నారు.కూరగాయల సాగుకు అందించే రాయితీలు రైతులకు ఆర్థికంగా తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు.

## ఓటు బచావో--దేశ్ బచావో నినాదంతో కాంగ్రెస్ ఉద్యమం..







**నారాయణఖేడ్,అక్టోబర్25 (సూర్యరేఖ)** ప్రజాస్వామ్య పరిరక్షణ,రాజ్యాంగ విలువల కాపాడటం,ప్రతి పౌరుడి ఓటు హక్కును సంరక్షించడమే లక్ష్యంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన పెంపొందిస్తూ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, డిజిటల్ వ్యూహకర్త సరల్ పటేల్,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతమ్ నగరి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వారు వివరించారు. ఓటర్ల జాబితాల రూపకల్పన,సవరణల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని నాయకులు కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని,జాబితాల్లో తప్పిదాలపై వచ్చిన ఫిర్యాదులను ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా పరిశీలించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను స్వతంత్రంగా,పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో ఎలాంటి అనుమానాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా వ్యవహరించాలని సూచించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తోందన్న కాంగ్రెస్ ఆరోపణలపై కూడా నాయకులు ప్రస్తావించారు.ప్రజల ఓటే దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తి అని నాయకులు స్పష్టం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడటం,ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు."సేవ్ డెమోక్రసీ--సేవ్ ఓట్,ఓటు బచావో -- దేశ్ బచావో"నినాదంతో ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

## ఎల్‌నినో సాకుతో బియ్యం ధరల పెంపు.

బ్లాక్ మార్కెట్ వ్యాపారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి..

రైస్ మిల్లులు,హోల్‌సేల్ కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించాలి:

ఎంసీపీఐయూ నేత పసులేటి వెంకటేష్




**బెల్లంపల్లి,అక్టోబర్25(సూర్యరేఖ)** బెల్లంపల్లి ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను సాకుగా చూపిస్తూ బియ్యం ధరలను అడ్డగోలుగా పెంచి విక్రయిస్తున్న వ్యాపారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐయూ పార్టీ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు.ఈ మేరకు పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...ప్రకృతి వైపరీత్యాలను ఆసరాగా చేసుకుని కొంతమంది స్వార్థపర వ్యాపారులు బియ్యం నిల్వలను అక్రమంగా దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు.సాధారణ ప్రజలు,మధ్యతరగతి కుటుంబాలు,పేదలు నిత్యం వినియోగించే సన్నబియ్యం ధరలు కిలోకు రూ.60నుంచి రూ.95 వరకు పెరగడం ఆందోళనకరమన్నారు.ఎల్‌నినో ప్రభావంతో దిగుబడులు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, దానిని సాకుగా చేసుకుని కొందరు వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు పెంచి సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. జిల్లాలోని బియ్యం హోల్‌సేల్ వ్యాపార కేంద్రాలు,రైస్ మిల్లులపై పౌరసరఫరాలశాఖ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు తక్షణమే తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.అక్రమంగా నిల్వ చేసిన బియ్యాన్ని గుర్తించి,బ్లాక్ మార్కెట్‌కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలకు బియ్యం అందుబాటు ధరల్లో లభించేలా ప్రభుత్వం,సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అధికారులు స్పందించని పక్షంలో ఎంసీపీఐయూ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్,పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,సంబోధి రాజేష్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 28యూనిట్ల రక్తం సేకరణ..

**కామారెడ్డి,అక్టోబర్25(సూర్యరేఖ)**



దోమకొండ మండల కేంద్రంలో ఉగాది సిండికేట్ మరియు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తల సేమియా బాధిత చిన్నారి కోసం నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన దోమకొండ ఎస్సై ప్రభాకర్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తూ ఆదర్శంగా బాలె సురేందర్,మ్యాక నాగరాజుల,ను అభినందించి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 7వేల యూనిట్లకు పైగా చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని,ఈ చిన్నారులకు ప్రతి15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని,వారి ప్రాణాలను కాపాడడానికి యువత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని,రక్తదాన శిబిరాలకు కావలసిన పూర్తి సహాయ సహకారాలను కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఇండియన్,రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి కృషి చేస్తామని అన్నారు. రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో ముందుకు వస్తేనే సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడగలుగుతామని,రక్తదాన శిబిరంలో పాల్గొనే రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను,స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు అందె గణేశ్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది బట్టు భరద్వాజ్,డాక్టర్ అజయ్, టెక్నీషియన్లు సతీశ్,గౌతం,తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్--రైలాపూర్ రోడ్డు విస్తరణకు రూ.6కోట్లు బ్రిడ్జి నిర్మాణానికి రూ.7.40 కోట్లు మంజూరు..

ఎంపీ ఈటల రాజేందర్‌కు బీజేపీ నాయకుల కృతజ్ఞతలు



**మేడ్చల్,అక్టోబర్25(సూర్యరేఖ)** మేడ్చల్ ఆర్‌యూబీ నుంచి రైలాపూర్ వరకు రోడ్డు విస్తరణ పనులకు రూ.6 కోట్లు, రైలాపూర్--గౌడవెల్లి బ్రిడ్జి నిర్మాణానికి హెచ్ఎండీఏ ద్వారా రూ.7.40 కోట్లు మంజూరు చేయించినందుకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మేడ్చల్ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో గిర్మాపూర్,రైలాపూర్ ప్రాంతాలకు చెందిన బీజేపీ నాయకులు,కార్యకర్తలు ఎంపీ ఈటల రాజేందర్ నివాసానికి వెళ్లి ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ నిధుల మంజూరుతో మేడ్చల్,రైలాపూర్,గౌడవెల్లి ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రజల రాకపోకలు సులభతరం అవుతాయని నాయకులు పేర్కొన్నారు.రోడ్డు విస్తరణ,బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడంలో చొరవ చూపిన ఎంపీ ఈటల రాజేందర్‌కు ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## షేక్ మహబూబ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పులిమామిడి రాజు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం

అందజేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి మీడియా రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి




**అందోల్ ప్రతినిధి,అక్టోబర్ 25 (సూర్యరేఖ):** సంగారెడ్డి పట్టణంలోని రెడ్లస్ హోటల్‌లో తెలంగాణ రాష్ట్ర యూత్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా షేక్ మహబూబ్‌ను శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పులిమామిడి రాజు మాట్లాడుతూ షేక్ మహబూబ్ మీడియా రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి,మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రజలకు,సమాజానికి మరింత సేవలందిస్తూ ముందుకు సాగాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ ఫెడరేషన్,టీ. వై.జె.ఎఫ్ నాయకులు, మీడియా మిత్రులు,పాత్రికేయులు, షేక్ మహబూబ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంద్రవెల్లి పాంచజన్య సంకల్ప సభకు భారీగా తరలిరావాలి..

మంచిర్యాల జిల్లా నుంచి వెయ్యి బైకులతో వెళ్లేలా కార్యాచరణ



**మంచిర్యాల,అక్టోబర్24(సూర్యరేఖ)** ఈనెల 30న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేసేందుకు మంచిర్యాల జిల్లా నుంచి భారీ సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు డా.ఉదారి చంద్రమోహన్ గౌడ్ పిలుపునిచ్చారు.సభకు జిల్లా నుంచి సుమారు వెయ్యి బైకులతో నాయకులు,కార్యకర్తలు తరలివెళ్లేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ కార్మికశాఖ మంత్రి బోడ జనార్దన్ కార్యాలయంలో ఆదివారం సభ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ...సభకు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరయ్యేలా సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా బోడ జనార్దన్ మాట్లాడుతూ... మంచిర్యాల,బెల్లంపల్లి,చెన్నూరు నియోజకవర్గాల నుంచి నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు అధిక సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి తిప్పర్తి సారన్న,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్,జిల్లా యువజన అధ్యక్షుడు ఐత ప్రశాంత్,శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు పొలసాని హారిక రావు,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి,కొరకొప్పుల మహేష్ గౌడ్,వేముల సాయికుమార్ గౌడ్,సందీప్ గౌడ్, సంపత్,అనిల్,సంపత్ కుమార్,జహీర్ ఖాన్,శ్రీవాణి, రజితతో పాటు హెచ్ఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ లో ఆర్ఎస్ఎస్ భారీగా నిర్వహించిన ర్యాలీ..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్25( సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆర్ గుడిమల్కాపూర్ పలు ప్రాంతాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో99 సంవత్సరాలు పూర్తి చేసుకొని100వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా స్వయం సేవకుల పద సంచలనం రూట్ మార్చ్ నిర్వహించారు.ఈ భారీ ఊరేగింపుకు భారతీయ జనతా పార్టీ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వశీ పుష్పములు వెదచల్లుతూ స్వాగతం పలికారు.ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులకు అల్పాహారం అందించారు.ఈ సందర్భంగా దేవర వశీ మాట్లాడుతూ...జాతీయతా భావనలతో స్ఫూర్తి పొందిన డాక్టర్ కేశవ్ బలీరామ్ హెడ్గేవార్ కొందరు ఉత్సాహవంతులైన యువకులతో కలిసి 1925 సెప్టెంబరు 27న నాగ్పుర్లో "సంఘ్"ను ప్రారంభించారని,హిందూ సమాజం'లో సౌశీల్యాన్ని పెంపొందించి జాతి నిర్మాణంలో భాగస్వామిని చేయడం "డాక్టర్"గా ప్రసిద్ధి పొందిన హెడ్గేవార్ ఎంచుకున్న ఆశయం అన్నారు.దీని సాధన కోసం అందుకు రెండున్నర సంవత్సరాలకు పూర్వమే ఆయన ప్రయోగాత్మకంగా వార్ధాలో రాష్ట్రీయ స్వయం సేవక్ మండల్ ప్రారంభించారని పేర్కొన్నారు.దానికి కొనసాగింపుగానే విజయదశమినాడు సంఘ్ ఏర్పాటు చేశారని గుర్తు చేసారు.

## అర్హులైన పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి..

బీఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ యాదవ్ పిలుపు



**మేడ్చల్,అక్టోబర్25(సూర్యరేఖ)** అర్హులైన పట్టభద్రులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పట్టభద్రుల ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ యాదవ్ పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని,అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య బలోపేతానికి తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన సూచించారు.మేడ్చల్‌లోని 297వ డివిజన్ పరిధిలో లైబ్రరీ వద్ద పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పట్టభద్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు ఆసక్తి చూపించారు. అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించడంతో పాటు,ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొనేలా నాయకులు ప్రోత్సహించారు.ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ...పట్టభద్రుల ఓటు హక్కు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని పేర్కొన్నారు.సమాజ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం,విద్యావంతుల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యత లభించాలంటే పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అర్హత ఉన్నప్పటికీ ఇంకా పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమని,ప్రతి పట్టభద్రుడు బాధ్యతగా వ్యవహరించి ఓటరుగా నమోదు కావాలని నాయకులు సూచించారు. పట్టభద్రులందరికీ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆర్.మల్లికార్జునస్వామి,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎస్.విష్ణుచారి,కో-ఆప్షన్ సభ్యులు నవీన్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వెలసిన వనదుర్గమ్మ సన్నిధికి భక్తజన ప్రవాహం..

భక్తజన సందోహంతో కిటకిటలాడిన ఏడుపాయల క్షేత్రం..

తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు..

మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు..

వనదుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఆలయ పరిసరాలు





**మెదక్ జిల్లా,పాపన్నపేట, అక్టోబర్25 (సూర్యరేఖ)** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న ఏడుపాయల వనదుర్గాభవాని అమ్మవారి ఆలయం ఆదివారం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. వారాంతపు సెలవు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.మంజీరా నది పరవళ్ల మధ్య ప్రకృతి అందాలతో అలరారుతున్న ఏడుపాయల క్షేత్రానికి చేరుకున్న భక్తులు ముందుగా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి,అనంతరం వనదుర్గమ్మను దర్శించుకున్నారు.తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థిస్తూ తీరొక్క మొక్కులు చెల్లించుకున్నారు.భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

**అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక సందడి..**

ఆదివారం ఉదయం నుంచే ఏడుపాయల క్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది.ఆలయ పరిసరాలు వనదుర్గమ్మ నామస్మరణతో మార్మోగాయి.కుటుంబ సమేతంగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఆలయం చుట్టూ పచ్చని చెట్లు,మంజీరా నది అందాలు భక్తులను ఆకట్టుకున్నాయి.వారాంతపు సెలవు నేపథ్యంలో భక్తుల రాకతో ఏడుపాయల వనదుర్గమ్మ క్షేత్రం ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకుంది. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

# ముదిరాజ్ భవనానికి రూ.25లక్షలు కేటాయిస్తా..





సొసైటీల ఎన్నికలు,పెండింగ్ ఇన్సూరెన్స్ సమస్యల పరిష్కారానికి కృషి..

ముదిరాజ్ సింహగర్జన సభలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల,అక్టోబర్25(సూర్యరేఖ)** ముదిరాజ్ సమాజ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హామీ ఇచ్చారు.మంచిర్యాల పట్టణంలో ముదిరాజ్ భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి రూ.25లక్షలు కేటాయిస్తానని ప్రకటించారు. ఆదివారం మంచిర్యాలలో నిర్వహించిన ముదిరాజ్ సింహగర్జన సభకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సమాజ అభివృద్ధి,సంఘం సమస్యల పరిష్కారంపై హామీలు ఇచ్చారు.ముదిరాజ్ భవన నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపు అంశాన్ని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని ఎంపీ తెలిపారు.భవనం నిర్మాణం ద్వారా ముదిరాజ్ సమాజానికి సమావేశాలు,సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అనుకూలమైన వేదిక అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

**సొసైటీల ఎన్నికలకు చొరవ..**

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4,800ముదిరాజ్ సొసైటీలు ఉండగా,మంచిర్యాల ప్రాంతంలోనే వెయ్యికి పైగా ఉన్నాయని వంశీకృష్ణ వెల్లడించారు. సొసైటీలకు ఎన్నికలు నిర్వహించడంలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి,ఎన్నికలు త్వరగా జరిగేలా కృషి చేస్తానని చెప్పారు. ఎన్నికల నిర్వహణ,చైర్మన్ల ఎంపిక ప్రక్రియలో సంఘానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

**పెండింగ్ ఇన్సూరెన్స్ సమస్యల పరిష్కారానికి కృషి..**

ముదిరాజ్ సంఘ సభ్యులకు సంబంధించిన ఇన్సూరెన్స్ పథకాలలో కొన్ని కేసులు పెండింగ్‌లో ఉండటం, మరికొన్నింటిపై నిర్ణయాలు వెలువడకపోవడం వంటి అంశాలు తన దృష్టికి వచ్చాయని ఎంపీ తెలిపారు.బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాకా వెంకటస్వామిని స్మరించుకుంటూ,తనను పార్లమెంట్‌కు పంపించి ఆశీర్వదించిన ముదిరాజ్ సమాజ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.సమాజం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,ముదిరాజ్‌ల అభివృద్ధి, ఐక్యత, బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.సమాజ సమస్యల పరిష్కారంలో ముందుండి సహకరిస్తానని సభాముఖంగా ప్రకటించారు.

# పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి..

అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించాలి..

రెండు రోజుల్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి..

మాజీ ఎంపీ మాలోత్ కవిత,మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్

మరిపెడ,సీరోలు,చిన్నగూడూరు మండలాల బీఆర్ఎస్ సన్నాహక సమావేశం..



**మరిపెడ,అక్టోబర్25(సూర్యరేఖ)** రానున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని బీఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఎంపీ మాలోత్ కవిత,మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సూచించారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు గెస్ట్ హౌస్ లో మరిపెడ,సీరోలు,చిన్నగూడూరు మండలాల బీఆర్ఎస్ నాయకులతో ఓటరు నమోదు సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కవిత మాలోత్ మాట్లాడుతూ...అర్హులైన పట్టభద్రుల్లో ఒక్కరు కూడా ఓటరు నమోదుకు దూరం కాకుండా చూడాలని సూచించారు.ప్రతి 100 మంది పట్టభద్రులకు ఒక ఇన్‌చార్జిని నియమించి,గ్రామాల వారీగా వివరాలు సేకరించాలని ఆదేశించారు.ఓటరు నమోదు బాధ్యతలు చేపట్టిన ఇన్‌చార్జిల పనితీరును గ్రామస్థాయిలో సమీక్షించాలని తెలిపారు.ప్రతి గ్రామంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి,వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ ప్రక్రియను ప్రాధాన్యతగా తీసుకుని,సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.సమావేశం జరిగిన రోజు నుంచి రెండు రోజుల్లోగా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఇన్‌చార్జిలకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు,మూడు మండలాల పట్టభద్రులు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు,గ్రామ సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు,యువజన నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడాలి..

## ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి:

## మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్** గ్లోబల్ వార్మింగ్, ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో నగర ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, భూగర్భ జలాల సంరక్షణకు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ అభివృద్ధి పనుల్లో భాగంగా 31వ డివిజన్‌లోని ఖాన్‌పూర్ రోడ్ నంబర్ 11, ప్రవిష్టా రోడ్డులో స్థానిక కార్పొరేటర్ సయ్యద్ ముఖద్దర్ హుస్సేన్ అలీతో కలిసి రూ.50 లక్షల యూఐడీఎఫ్ నిధులతో ఆర్‌సీసీ, ఎస్‌డబ్ల్యూజీ పైపులైన్ డ్రైనేజీ, సీసీ ప్యాచ్, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని 66 డివిజన్లలో రూ.50 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా నగర అభివృద్ధికి రూ.840 కోట్ల నిధులు సమకూర్చామని, త్వరలో పలు ప్రాజెక్టుల పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించాలని, తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. రోడ్లపై పశువులను వదలకుండా సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## కేసుల బారిన పడకుండా, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారం సులువు

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి.

**జయశంకర్ భూపాలపల్లి.** వ్యక్తిగత రాగద్వేషాలు కలిగి ఉండడం, ప్రతీకార చర్యలకు పూనుకోవడం, కేసుల బారిన పడటం వ్యర్థమని, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం ఉత్తమమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి తాడూరు మహతి వైష్ణవి తెలిపారు. ట్రైనింగ్ పొందిన మీడియేటర్స్, కమ్యూనిటీ మీడియేటర్స్ మరియు పారా లీగల్ వాలంటీర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. జడ్జీ మాట్లాడుతూ కేసుల్లో చిక్కి ఏండ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగడం వల్ల జరిగే నష్టాన్ని ప్రజలకు వివరించాలని, మధ్యవర్తిత్వం ద్వారా కూర్చుని మాట్లాడుకోవడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం మంచిదనే విషయాన్ని అందరికి అవగాహనా కల్పించాలని సూచించారు.

# ఉప్పల్‌లో కోలాహలంగా మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు..





**పది డివిజన్ల నుంచి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు**

**అర్ధరాత్రి నుంచే శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరిన అభిమానులు**

**ఉప్పల్,అక్టోబర్25(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం నాయకులు, కార్యకర్తలు,అభిమానుల మధ్య అంబరాన్నంటాయి.నియోజకవర్గవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు కోలాహలంగా, ఉత్సాహభరితంగా కొనసాగాయి. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆయన నివాసం వద్ద సందడి నెలకొంది.

**అర్ధరాత్రి నుంచే శుభాకాంక్షల వెల్లువ..**

మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గంలోని పది డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు శనివారం అర్ధరాత్రి నుంచే ఆయన నివాసానికి చేరుకున్నారు.పుష్పగుచ్ఛాలు అందజేస్తూ,శాలువాలతో ఘనంగా సత్కరిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పలువురు నాయకులు ,కార్యకర్తలు ఆయనతో కలిసి కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**కార్యకర్తలతో సందడిగా వేడుకలు..**

నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో జన్మదిన వేడుకలు సందడిగా సాగాయి. అభిమానుల శుభాకాంక్షలు,నాయకుల అభినందనలతో ఆయన నివాసం వద్ద ఉదయం నుంచి ఉత్సాహభరిత వాతావరణం కనిపించింది. పార్టీ శ్రేణులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకల్లో పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు..**

తన జన్మదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి,తనపై అభిమానంతో శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,శ్రేయోభిలాషులందరికీ మందముల పరమేశ్వర్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.తన జన్మదినాన్ని ఇంతటి ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య జరిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలకు ఉపాధి బాట..డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ



**మోవో సహకారంతో ప్రత్యేక కేంద్రం..నెలకు100 మందికి శిక్షణ**

**యువతకు విదేశీ ఉద్యోగ అవకాశాలపైనా మంత్రి వివేక్ దృష్టి..**

**మందమర్రి,అక్టోబర్25(సూర్యరేఖ)** మహిళలు,యువతకు నైపుణ్యాలను అందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే దిశగా మందమర్రిలో ప్రత్యేక డ్రైవింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు వేగవంతమయ్యాయి.రాష్ట్ర కార్మిక,గనులశాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చొరవతో మోవో సంస్థ సహకారంలో పట్టణంలోని సమ్మక్క--సారలమ్మ మహిళా భవన్‌లో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఆదివారం మంత్రి మోవో ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించి, ప్రాజెక్టు మాస్టర్ ప్లాన్ బోర్డును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని త్వరగా ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు,బస్సులు,ట్రక్కుల డ్రైవింగ్‌లో శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. నెలకు సుమారు 100మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేశామని, కేంద్రం ఏర్పాటుకు రూ.35లక్షల నుంచి రూ.40లక్షల వరకు ఖర్చు అవుతుందని పేర్కొన్నారు.ఈ వ్యయాన్ని సిఎస్ఆర్,డిఎంఎఫ్ నిధుల ద్వారా సమకూర్చనున్నట్లు తెలిపారు.

**డ్రైవింగ్‌తో స్వయం ఉపాధి..**

శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలు ప్రభుత్వ సబ్సిడీ రుణాల సహాయంతో ఆటోలు కొనుగోలు చేసి స్వయం ఉపాధి పొందవచ్చని మంత్రి సూచించారు. హెవీ వెహికల్ డ్రైవింగ్‌లో నైపుణ్యం సాధించిన యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామన్నారు.మోవో సంస్థ ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం,తొలి దశలో 5,000మంది మహిళలకు నామమాత్రపు రిజిస్ట్రేషన్ ఫీజుతో పూర్తిగా ఉచిత శిక్షణ అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని రూపొందించారు.

**జర్మనీ ఉద్యోగాలపైనా ప్రత్యేక దృష్టి..**

స్థానిక యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఇప్పటికే ఎ2స్థాయి పూర్తి చేసిన అభ్యర్థులు బి2స్థాయి శిక్షణను పూర్తిచేసుకుని అవసరమైన అర్హతలు సాధిస్తే జర్మనీలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని చెప్పారు.వార్షికంగా రూ.20లక్షల నుంచి రూ.25లక్షల వరకు వేతనం పొందే అవకాశాలున్నాయని వివరించారు.

**కాళేశ్వరంపై బీఆర్ఎస్‌కు మంత్రి సవాల్..**

డ్రైవింగ్ శిక్షణ కేంద్రం పరిశీలన సందర్భంగా రాష్ట్ర రాజకీయాలు,సాగునీటి ప్రాజెక్టుల అంశాలపైనా మంత్రి స్పందించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.మేడిగడ్డ,అన్నారం బ్యారేజీల సమస్యలు ప్రాజెక్టు నిర్వహణపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని పేర్కొన్నారు.గత పదేళ్ల పాలనలో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నేతలను డిమాండ్ చేశారు.

**నీటిని పొదుపుగా వినియోగించాలి..**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో రిజర్వాయర్లలోని నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమిస్తూ జాగ్రత్తగా వినియోగించాలని మంత్రి ప్రజలకు సూచించారు. గత ప్రభుత్వ నిర్ణయాలపై విమర్శలు చేస్తూనే, ప్రస్తుత పరిస్థితుల్లో నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు.పట్టణంలో ఏర్పాటు కానున్న డ్రైవింగ్ శిక్షణ కేంద్రం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి,యువతకు నైపుణ్యాభివృద్ధి,విదేశీ ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ అందుబాటులోకి రానుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోవో సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 23,24 తేదీల్లో మందు బాబులపై 481 కేసులునమోదు..




**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్25(సూర్యరేఖ)** ప్రయాణికుల భద్రతను పెంపొందించడానికి నగర రహదారులపై రోడ్డు ప్రమాదాలను నివారించడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా ఈనెల 23,24వ తేదీలలో రెండు రోజుల పాటు నగరం అంతటా డ్రంకెన్ డ్రైవింగ్ పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సోదాల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ481మంది డ్రైవర్లు పట్టుబడ్డారని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.పోలీసుల వివరాల ప్రకారం పట్టుబడిన వారిలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు ఉన్నారన్నారు.మొత్తం 481కేసులలో 397ద్విచక్ర వాహనాలు,30త్రిచక్ర వాహనాలు(ఆటోలు),28 నాలుగు చక్రాల(కార్లు)54,ఇతర భారీ వాహనాలు 2 మొత్తం 481మంది డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు.మద్యం సేవించిన వారి రక్తంలో ఆల్కహాల్ స్థాయిలను నిర్ధారించే బ్రీత్ అనలైజర్ పరీక్షలలో షాకింగ్ నిజాలు బయటపడ్డాయి.ప్రమాదకర స్థాయిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.మద్యం సేవించిన పరిమాణం ఆధారంగా నమోదైన కేసుల వివరాలు 30నుంచి 50శాతం మధ్య106కేసులు,51నుంచి 100శాతం మధ్య 223 కేసులు,101నుంచి 150శాతం మధ్య 85కేసులు,151నుంచి 200శాతం మధ్య35 కేసులు,201నుంచి 250శాతంమధ్య 23 కేసులు,251నుంచి 300శాతం మధ్య 6కేసులు, 300 కంటే ఎక్కువ శాతం 3కేసులు నమోదు కావడం నమోదు జరిగిందని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల సహించేది లేదు అనే విధానాన్ని అమలు చేస్తున్నట్లు ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని,ఈ ప్రత్యేక డ్రైవ్లు భవిష్యత్తులోనూ నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.రహదారి భద్రతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని,తనిఖీలలో వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## రెడ్లస్ హోటల్లో ఘనంగా టీవైజెఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ జన్మదిన వేడుకలు..

**టీవైజెఎఫ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల భాగయ్య**




**అందోల్ ప్రతినిధి,అక్టోబర్25(సూర్యరేఖ)**సంగారెడ్డి పట్టణంలోని రెడ్లస్ హోటల్‌లో తెలంగాణ యూత్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల భాగయ్య,షేక్ మహబూబ్,ను శాలువాతో ఘనంగా సన్మానించి,పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల భాగయ్య మాట్లాడుతూ...షేక్ మహబూబ్ మీడియా రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి,మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజలకు,సమాజానికి మరింత సేవ చేయాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గం అధ్యక్షులు మదరి నాగరాజ్,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అభేద్,ఆర్గనైజేషన్ సెక్రెటరీ నరేష్,రాజు,ప్రకాశం,తెలంగాణ రాష్ట్ర యూత్ ఫెడరేషన్ సభ్యులు షేక్ మహబూబ్,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నవంబరు 1న చలో ఢిల్లీ జయప్రదం చేదాం..

**దేశ రాజధానిలో తెలంగాణ గళం వినిపిధం,బలం చూపిద్దాం..**




**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్25 (సూర్యరేఖ)** తెలంగాణ కాంగ్రెస్ నవంబరు1న నిర్వహించ తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేదాం అని కార్వాన్ నియోజక వర్గం బిబ్లాక్ అధ్యక్షులు కొంటెపుడి చంటిబాబు పిలిపునిచ్చారు.ఈ సందర్భంగా లంగర్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో చంటిబాబు మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారం కోసం,ప్రజల హక్కుల పరిరక్షణ కోసం,తెలంగాణకు న్యాయం సాధించే లక్ష్యంతో ఢిల్లీలోని రాంలీలా మైదానం వేదికగా చేపట్టిన చలో ఢిల్లీ కాంగ్రెస్ పోరు కార్యక్రమం జయప్రదం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులమంతా ఐక్యంగా ముందుకు సాగుదాం అని పిలుపు నిచ్చారు.మన పోరాటం ప్రజల కోసం అని,మన ప్రయాణం న్యాయం కోసం మని,మన నినాదం తెలంగాణ హక్కుల సాధన కోసం ప్రజా పోరాటమే మన బాట అని చంటిబాబు పేర్కొన్నారు.

# స్వయం వృద్ధితో పద్మశాలీయులు దేశ ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేయాలని

**కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ జాయింట్ డైరెక్టర్,అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి ఎ.రంగనాథ్ పిలుపు..**

**నేషనల్ పోలీస్ అకాడమీలో రంగనాథ్ ను కలసి ఘనంగా సన్మానించిన పద్మశాలీలు**

**రాజేంద్రనగర్,అక్టోబర్25(సూర్యరేఖ)** మారుతున్న కాలానుగుణంగా పద్మశాలీయులు ఎంచుకున్న రంగాలలో స్వయం వృద్ధి సాధించే దిశగా ప్రణాళికతో ముందుకు సాగాలని కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ జాయింట్ డైరెక్టర్,అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి ఎ.రంగనాథ్ పిలుపునిచ్చారు.కులవృత్తి,ఉద్యోగ ధర్మాలను పాటిస్తూ దేశఆర్థిక పురోగతిలో పద్మశాలీయులు తమవంతు పాత్ర వహించాలని ఆయన కోరారు. ఇటీవల అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శిగా నియమింతులైన ఎ.రంగనాథ్ అధికారిక పర్యటనలో భాగంగా ఆదివారం శివరాంపల్లిలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీసులు అకాడిమీ వచ్చారు.ఈ సమాచారం అందుకున్న తెలంగాణ పద్మ:శాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యుడు ఏర్వ సత్యనారాయణ,రంగారెడ్డి జిల్లా ఆసంఘం మీడియా సెల్ అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ స్థానిక పద్మశాలి సంఘాల నాయకులతో కలసి ఎ.రంగనాథ్ ను మర్యాదపూర్వకరంగా కలిసి,ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎ.రంగనాథ్ మాట్లాడుతూ... దేశానికి వెన్నెముక రైతు అయితే ఆతర్వాతి స్థానం చేనేత పద్మశాలీలయులదని గుర్తు చేశారు. ప్రపంచీకరణ,వస్త్ర తయారీ యాంత్రీకరణతో చేనేత వృతికి గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆదరణ తగ్గి,వృత్తి పరంగా చితికిపోతూ వస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో విద్యావంతులైన పద్మశాలీయులు వృత్తిపరంగా రాణించేందుకు అనుకూల మార్గాలను,నూతన ఉత్పత్తి ఒరవడులను మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వివిధ దేశాల నుంచి దిగమతి అవుతున్న



వస్త్రాల స్థానంలో దేశీయ ఉత్పత్తులను తయారు చేసి నిలదొక్కుకునే విధానాలపై నైపుణ్యత సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘాల నాయకులు కోట శ్యామ్ కుమార్, శిరందాసు నరేందర్,కోట పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం నగరంలోని నారాయణగూడ రాజ్ మొహల్ల పద్మశాలి సంఘం భవనంలో అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో రంగనాథ్ పాల్గొన్నారు.కేంద్ర ఆర్థికశాఖలో ఉన్నతస్థానంలో కొనసాగుతూనే తన సొంత సామాజిక వర్గానికి సేవలందించడానికి రంగనాథ్ చేస్తున్న కృషిని జాతీయ,వివిధ రాష్ట్రాల పద్మశాలి సంఘాల నాయకులు అభినందించారు.

# నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

**రైతులకు ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు నష్టపరిహారం చెల్లించాలి**

**ఎండిపోయిన పంటలను పరిశీలించిన అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు**

**రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలి: వి.ప్రభాకర్**

**నారాయణపేట,అక్టోబర్ 25 (సూర్యరేఖ):** ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల కారణంగా నారాయణపేట జిల్లాలో రైతులు తీవ్ర పంట నష్టాలను ఎదుర్కొంటున్నారని,తక్షణమే జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు వి.ప్రభాకర్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామంలో ఎండిపోయిన పంటలను అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు పరిశీలించారు.సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.ప్రభాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రాము,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు ఎం.హన్మేశ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవుల అశోక్,రైతు సంఘం జిల్లా నాయకులు క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించి రైతులతో మాట్లాడారు.సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు,పంట నష్టాలు,ఆర్థిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే సుమారు 45 నుంచి 50 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని,దీంతో వరి,పత్తి,కంది తదితర పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు,కూలీల ఖర్చుల రూపంలో రైతులు పెట్టిన పెట్టుబడులు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పంటలు చేతికి రాకపోవడంతో బ్యాంకుల నుంచి తీసుకున్న పంట రుణాలను ఎలా చెల్లించాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి జీవించే నారాయణపేట జిల్లా రైతాంగాన్ని కరువు పరిస్థితుల నుంచి కాపాడేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.క్షేత్రస్థాయిలో పంట నష్టాలను సమగ్రంగా అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరారు.ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు: నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని,వరి పంటకు ఎకరాకు రూ.30 వేల చొప్పున,పత్తి,కంది తదితర వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేల



చొప్పున నష్టపరిహారం చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు.పంట నష్టాల కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతుల పంట రుణాలను రద్దు చేసి,తదుపరి సాగు కోసం బ్యాంకుల ద్వారా కొత్త రుణాలు మంజూరు చేయాలని కోరారు.వర్షాభావ పరిస్థితుల వల్ల పశువులకు మేత కొరత ఏర్పడకుండా ఉచిత పశుగ్రాసాన్ని అందుబాటులోకి తీసుకురావాలని,కరువు పరిస్థితులను తట్టుకొని పండించగల ఆరుతడి పంటల సాగు కోసం రైతులకు ఉచితంగా విత్తనాలు,ఎరువులు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతాంగాన్ని ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని,పంట నష్టాలపై ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో నష్టాలను గుర్తించి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని స్పష్టం చేశారు.రైతులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ పంటల పరిశీలన కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు,అఖిలభారత ఐక్య రైతు సంఘం నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి,ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి,బి.నారాయణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు,హాజీ మలన్,ఏ.రాములు,ఎం.సుభాష్,వార్డు సభ్యుడు రఫీ,దామోదర్,రైతులు రాములు,చుక్కప్ప,హనుమంతు,కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవుని పరిచర్య విషయంలో ఆసక్తి కలిగి ఉండాలి..

: పాస్టర్ లాజరస్

**రాజేంద్రనగర్,అక్టోబర్25(సూర్యరేఖ)** దేవుణ్ణి ఆరాధించే విషయం,మందిరానికి వచ్చే విషయంలో ఆసక్తి కలిగి ఉండాలని అమలాపురం తాటిపాకకు చెందిన పాస్టర్ లాజరస్ అన్నారు. రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ పాస్టర్ సిస్టర్ సీహెచ్ ప్రభావతి ఆధ్వర్యంలో ఆదివారం చర్చిలో జరిగిన ఆరాధనలో ఆయన పాల్గొని బైబిల్ సందేశాలను అందచేశారు.సమూయేలు దేవునికి పరిచర్య చేసే విషయంలో ఆసక్తి కలిగి ఉన్నాడని, దావీదు మహారాజుగా ఉండి కూడా దేవుని మందిరం,ఆయన సేవ అన్న ముందుండే వాడని గుర్తు చేశారు.బైబిల్ లో అనేక మంది భక్తులు దేవుణ్ణి ఎంతగానో ప్రేమించారని గుర్తు చేశారు.దేవునికి ఇచ్చేవారని ఆయన అత్యధికముగా దేవిస్తాడన్నారు. నేను దేవునికి ఇచ్చి ఎంతగానో దీవించబడ్డానని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరు దేవుని మందిరానికి సమయానికి



రావాలని,ఆయనకు ఇచ్చే వారిగా ఉండాలని సూచించారు.అంతకు ముందు బ్రదర్ శశిధర్ కీర్తనలు 121వ అధ్యాయాన్ని చదివి వివరించారు.చర్చి పాస్టర్ సిస్టర్ సీహెచ్ ప్రభావతి ప్రార్థనలో నడిపించారు.సంఘ క్రమాన్ని సంఘ సభ్యులకు తెలియచేశారు.

## పట్టభద్రుల ఓటరు నమోదు కోసం ఫారం-18 పంపిణీ..



**సికింద్రాబాద్,అక్టోబర్25(సూర్యరేఖ)** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఓటరు జాబితా తయారీ ప్రక్రియ ప్రారంభమైనందున, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-18పంపిణీ కార్యక్రమాన్ని సికింద్రాబాద్‌లో నిర్వహించారు.సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు,సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన ఆడం సంతోష్ కుమార్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం ఫారం-18లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్,గుంటి కృష్ణ, నాయకురాళ్లు రూత్ క్లారి,కస్తూరి,సంతోషి తదితరులు పాల్గొన్నారు.

**ఓటరు నమోదుకు అర్హతలు:**

01-11-2026నాటికి డిగ్రీ పొంది మూడేళ్లు పూర్తయి ఉండాలి,సంబంధిత పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో సాధారణ నివాసి అయి ఉండాలి,గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి,

**కావాల్సిన పత్రాలు..**

డిగ్రీ లేదా ప్రొవిజినల్ సర్టిఫికెట్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,ఓటర్ ఐడీ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫొటో అవసరం ఉంటుందన్నారు. దరఖాస్తుకు చివరి తేదీ వచ్చే నెల 6వ తేదీ.. అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎవశీవశ్రీఖఅస్త్రుఖు.అఱఎ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో లేదా సంబంధిత ఈఆర్ఓ/ఏఈఆర్ఓ కార్యాలయంలో ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.ఫారం-18కావాల్సిన వారు నిర్వాహకులను సంప్రదించాలని సూచించారు.

## ఎన్నికలకు సిద్ధంగా ఉండండి..

జనసేన పార్టీ తెలంగాణ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్

**కామారెడ్డి,అక్టోబర్25(సూర్యరేఖ)** జిహెచ్ఎంసి ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఆదివారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అధ్వర్యంలో జనసేన పార్టీ జిహెచ్ఎంసి,ఎంఎంసీ,సిఎంసీ సమావేశంలో శంకర్ గౌడ్ మాట్లాడారు.పార్టీ ఆవిర్భావం నుంచి తెలంగాణలో పార్టీ బలోపేతంకై అంకితభావంతో పనిచేస్తోన్న ప్రతి ఒక్కరికీ రాబోయే ఎన్నికల్లో సముచిత స్థానం దక్కుతుందని స్పష్టం చేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలకు పోటీ చేయాలనుకునే అభ్యర్థులు,నాయకులు నిరంతరం ప్రజలతో మమేకమై,స్థానిక సమస్యలపై పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను,జనసేన చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర రాజకీయ భవిష్యత్తుకు ఈ ఎన్నికలు ఒక దిక్సూచిగా మారనున్నాయని,జనసైనికులు అందరూ సమన్వయంతో పనిచేసి విజయం దిశగా అడుగులు వేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రచార కార్యదర్శి ఆర్.కె.సాగర్ మాట్లాడుతూ...అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి ప్రజలు,నాయకులు జనసేన వైపు చూస్తున్నారని తెలిపారు.ప్రతి ఒక్క నాయకుడు వారి యొక్క డివిజన్ పరిధిలో బలం పెంచుకోవాలని,ప్రజలతో మమేకం కావాలని,ప్రజల సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలని,ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేశారు.

## చౌటాకుర్ గ్రామ ప్రజల ఆపద్బాంధవుడు..

సర్పంచ్ పరకాల రామ్ రెడ్డి.



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్25(సూర్యరేఖ)** చౌటకూర్ మండల కేంద్రంలోని రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పరకాల రామ్ రెడ్డి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.గ్రామంలో బోర్లను మరమ్మతులు పనులు చేపట్టారు.వచ్చే వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా ప్రజలకు త్రాగునీరుకు ఇబ్బందులు రాకుండా మూడు బోర్లను ప్రెస్సింగ్ చేయించాడు.ఇది తెలుసుకున్న గ్రామ ప్రజలు సర్పంచ్ పరకాల రామ్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# నారాయణపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి

**రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలి**

**కలెక్టరేట్ ఎదుట తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మహాధర్నా**

**సోమవారం ఉదయం 10 గంటలకు వివేకానంద పార్కు వద్దకు తరలిరావాలి**

**నారాయణపేట,అక్టోబర్ 25 (సూర్యరేఖ):** నారాయణపేట జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి,పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నారు.సోమవారం ఉదయం 10 గంటలకు వివేకానంద పార్కు వద్ద జరిగే ఈ కార్యక్రమానికి రైతులు,ప్రజలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు,విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.జిల్లాలో వర్షాభావ పరిస్థితులు,నీరు,విద్యుత్ కొరత కారణంగా రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని తెలంగాణ రక్షణ సేన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.పంటల సాగు కోసం విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు,కూలీల రూపంలో పెట్టిన పెట్టుబడులు వృథా అవుతుండటంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అప్పుల భారంతో సతమతమవుతున్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మహాధర్నాకు తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షుడు,నారాయణపేట అసెంబ్లీ ఇన్‌చార్జి గవినోళ్ల శ్రీనివాస్,కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజా ప్రభాకర్,మక్తల్ నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ వెంకటన్న ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

**రైతుల ప్రధాన డిమాండ్లు**

నారాయణపేట జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలి.ఎండిపోయిన పంటలతో నష్టపోయిన రైతులను గుర్తించి ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలి.వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా కల్పించాలి.పంట నష్టాలను సమగ్రంగా అంచనా వేసి అర్హులైన రైతులకు తగిన పరిహారం చెల్లించాలి.రైతుల పంట రుణాల విషయంలో ఉపశమనం కల్పించి,వారిని అప్పుల భారం నుంచి ఆదుకోవాలి.




**ధర్నాను విజయవంతం చేయాలి**

జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,రైతులకు న్యాయం జరిగేలా ఒత్తిడి తీసుకురావడమే మహాధర్నా ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాల నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థాయి ప్రతినిధులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో సమాజ మార్పు కోసం యువత ముందుకు రావాలి

**ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలి**

**కులమత ఉన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి.. ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలి**

**గుమ్మడి నర్సయ్య,పోటు రంగారావు పిలుపు**



**దామరగిద్ద,అక్టోబర్ 25 (సూర్యరేఖ):** భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత సమాజ మార్పు కోసం ముందుకు రావాలని,కులమత ఉన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు.దామరగిద్ద మండలం ఉడ్మల్‌గిద్ద గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ,ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్),విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో వారు ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు.పెద్దింటి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం యువత,విద్యార్థులు,ప్రజలను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువలు,రాజ్యాంగ హక్కులు,సామాజిక న్యాయం పరిరక్షణ కోసం యువత చైతన్యంతో ముందుకు రావాలని అన్నారు.

**ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలి**

దేశంలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా పటిష్టమైన రక్షణలు కల్పించాలని,ఓటర్ల జాబితాల సవరణలో పారదర్శకత,సరైన సమాచారం,న్యాయమైన విధానాలకు హామీ ఇవ్వాలని కోరారు.ప్రజల ఓటు హక్కుకు ఆటంకం కలిగించే పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని,ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**భగత్‌సింగ్ ఆశయాలను అధ్యయనం చేయాలి**

భగత్‌సింగ్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడే కాకుండా సమానత్వం,సామాజిక న్యాయం,దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం కలలు కన్న విప్లవకారుడని నాయకులు పేర్కొన్నారు.ఆయన ఆశయాలను నేటి యువత అధ్యయనం చేయాలని సూచించారు. నిరుద్యోగం ,పేదరికం, కులవివక్ష,మతతత్వం,విద్యారంగంలోని అసమానతలు వంటి సమస్యలపై ప్రశ్నించే చైతన్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.యువత వ్యక్తిగత అభివృద్ధికే పరిమితం కాకుండా సమాజంలోని అన్యాయాలను గుర్తించి,ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు.శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు.

**ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాలి**

కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజాస్వామ్య వ్యవస్థలు,రాజ్యాంగ సంస్థలు,పౌర హక్కులపై చూపుతున్న ప్రభావాన్ని ప్రజలు చర్చించాలని నాయకులు అన్నారు.ప్రజలకు నష్టం కలిగించే విధానాలపై ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలియజేయాలని సూచించారు.నిరుద్యోగం,ధరల పెరుగుదల,విద్యా,వైద్య రంగాల్లో అసమానతలు,కార్మికుల సమస్యలు,రైతుల ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.అధికార కేంద్రీకరణకు బదులుగా ప్రజాస్వామ్య విలువలు,జవాబుదారీతనం,పౌర హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

**కులమత విద్వేషాలకు వ్యతిరేకంగా పోరాడాలి**

కులం,మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించడం,వివక్ష చూపడం,సమాజాన్ని విభజించడం ప్రజల ఐక్యతకు విఘాతమని నాయకులు పేర్కొన్నారు.అంటరానితనం,కులవివక్ష,మతవిద్వేషం,మహిళలపై వివక్ష వంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా యువత నిలబడాలని పిలుపునిచ్చారు.కులమతాలకు అతీతంగా మనుషులందరినీ సమానంగా గౌరవించే సంస్కృతిని పెంపొందించుకోవాలని,భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు.భగత్‌సింగ్ విప్లవ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై అధ్యయనం చేసి,అన్యాయాన్ని ప్రశ్నిస్తూ విద్య,ఉపాధి,సామాజిక న్యాయం,ప్రజాస్వామ్య హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.హన్మేష్,ప్రభాకర్,రామకృష్ణ,పుల్లయ్య,రామయ్య,అశోక్,నారాయణపేట జిల్లా కార్యదర్శి బి.రాము,డివిజన్ కార్యదర్శి కాశీనాథ్,న్యాయవాది కాలేశ్వర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,పార్టీ జిల్లా నాయకులు నర్సింహా,కొండా నర్సిములు,గ్రామ ఉపసర్పంచ్,పార్టీ గ్రామ కార్యదర్శి పి.తాయప్ప,సీపీఎం గ్రామ కార్యదర్శి గొర్ల పెంటప్ప,నాయకులు సాయి,మధు,మహేష్,పి.ప్రకాష్,మల్లేష్,రవి,భీమేష్,వార్డు సభ్యులు భీంశాప్ప,హన్మంతు,నారాయణ,గొల్ల భీమేష్,భరత్,గోవింద్,కృష్ణ,అంజి, ఆనంద్,శ్రీను,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ విస్తీర్ణం పెంపుదల, కలప, జంతువుల స్మగ్లింగ్ అరికట్టడమే ధ్యేయం

**మెదక్** శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ , జిల్లా అటవీ సంరక్షణ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి , పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో అడవుల సంరక్షణకు ,పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలో అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని, సరిహద్దులను జియో-ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించాలని నిర్ణయించారు.పోడు భూముల సమస్యలు, అక్రమ కలప రవాణా వన్యప్రాణుల వేటను అరికట్టడానికి అటవీ , పోలీస్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.అటవీ సరిహద్దు గ్రామాల్లోని ప్రజలకు, యువతకు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, అటవీ సంరక్షణలో వారిని భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా అటవీ శాఖ అధికారి జో జి మాట్లాడుతూ..అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అడవుల రక్షణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ ,డిఎస్పీ ప్రసన్న కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా సోమ సందీప్ గుప్తా

**బాబుల్ రెడ్డినగర్ బస్తీకి చెందిన సందీప్ గుప్తాకు కీలక బాధ్యతలు..**

**నియామక పత్రం అందజేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరన్ రెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: సోమ సందీప్ గుప్తా**





**రాజేంద్రనగర్,అక్టోబర్25(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బాబుల్ రెడ్డినగర్ బస్తీకి చెందిన సోమ సందీప్ గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరన్ రెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సమక్షంలో సందీప్ గుప్తాకు నియామక పత్రాన్ని అందజేశారు. నియోజకవర్గ స్థాయిలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడం,యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం,ప్రజా సమస్యల పరిష్కారానికి యువత తరఫున కృషి చేయడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని సోమ సందీప్ గుప్తా తెలిపారు.తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి,స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,యువజన కాంగ్రెస్ కార్యకలాపాలను విస్తృతం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సందీప్ గుప్తా స్పష్టం చేశారు.

## పట్టభద్రులారా..గడువు ముగియకముందే ఓటరుగా నమోదు చేసుకోండి

**నవంబర్ 6చివరి తేదీ..**

**అర్హులెవరూ అవకాశాన్ని కోల్పోవద్దు..**

**ప్రతి పట్టభద్రుడి చేతిలో ఓటు హక్కు ఆయుధం కావాలి..**

**సర్పంచ్ నాగనాయక్**



**మరిపెడ,అక్టోబర్ 25(సూర్యరేఖ)** ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ గడువు ముగియకముందే ఓటరుగా నమోదు చేసుకోవాలని, పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6చివరి తేదీ కావడంతో అర్హులెవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా వెంటనే తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని వాల్యతండా సర్పంచ్ నాగనాయక్ కోరారు.ఈ సందర్భంగా ఆదివారం నాగనాయక్ మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ముందుగా ఓటరుగా నమోదు కావడం అవసరమని పేర్కొన్నారు.అర్హులైన పట్టభద్రులు నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకోవడంతోపాటు,తమ స్నేహితులు,సహచర పట్టభద్రులకు కూడా సమాచారం అందించాలని సూచించారు.ఓటరు నమోదుకు గడువు సమీపిస్తున్నందున చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రతి పట్టభద్రుడి చేతిలో ఓటు హక్కు ప్రజాస్వామ్య ఆయుధంగా మారాలని,అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని నాగ నాయక్ పిలుపునిచ్చారు.

## ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు..



**ఉప్పల్,అక్టోబర్25(సూర్యరేఖ)** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలేపాక అంజయ్య,19వ డివిజన్ నాయకులతో కలిసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి నివాసానికి వెళ్లి వారికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్,ఇంజ మల్లేష్,జెమినీ,సమ్మయ్య,సురేష్ గౌడ్,శ్రీకాంత్, కిషోర్,నరేందర్,కృష్ణ నాయక్,లాజరు బాబు,పంగ యాకూబ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలమైన మంథని పాత పెట్రోల్ బంకు...

అడ్డుగా ఉన్న ప్రధాన పార్టీ కార్యకర్తల ఫ్లెక్సీలు అధికారుల నిర్లక్ష్యం..
గతంలో ప్రమాదాలు జరిగిన పట్టించుకోని అధికారులు..
మరణించిన యువకుని కుటుంబానికి 25లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలి..
ప్రజా సంఘ నాయకులు డిమాండ్..





**మంథని,అక్టోబర్25(సూర్యరేఖ)** మంథని పట్టణంలోని పాత పెట్రోల్ బంక్ ప్రధాన దహదారి పై ఘోర రోడ్డు ప్రమాద జరిగింది.అధిక లోడ్ తో వేగంగా వస్తున్నా ఇసుక లారీ ఢీకొనడంతో మల్లెపల్లి గ్రామనికి చెందిన యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు సంఘటన స్థలాన్ని ప్రజాసంఘాల నాయకులు పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ...ప్రధాన రహదారిపై అతివేగంగా, ఓవర్ లోడ్ తో ఇసుక లారీలు యదేచ్ఛగా తిరుగుతున్న మైనింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తిని విధంగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. అతివేగంగా అధికలోడుతో వెళ్తున్న లారీలపై ఆర్‌డబి మరియు పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.పాత పెట్రోల్ బంక్ ప్రధాన కూడలిలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ ను రోడ్డు వెడల్పులో భాగంగా తొలగించడం జరిగింది మరి రోడ్డు మరమ్మత్తులు అయిపోయినాక ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాల్సిన అధికారులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.రోడ్డు వెడల్పులో భాగంగా సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డును ఇష్టానుసారంగా వెడల్పు చేసుకుంటూ రోడ్డు మధ్యలో స్తంభాలను కూడా తీసివేయకుండా రోడ్డు వెడల్పు చేయడం ఆర్ అండ్ బి అధికారులు ఆకాంట్రాక్టర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణ చేశారు.పాత పెట్రోల్ బంక్ ఏరియాలో రహదారికి ఇరువైపుల అధికారులు మరియు ప్రతిపక్ష పార్టీ కార్యకర్తల ఫ్లెక్సీలు అడ్డుగా ఉండటం వల్ల వాహనదారులకు అడ్డుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.రోడ్డు మరమ్మత్తులు భాగంలో స్పీడ్ బ్రేకర్లు వేయకుండా అలాగే వదిలేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ప్రజా సంఘాల నాయకులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఒక నిండు ప్రాణం బలైందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఓవర్ లోడ్ తో వెళ్తున్న ఇసుక లారీలను అరికట్టాలని,ప్రధాన కూడలిలో తిరిగి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి రోడ్డుకు అడ్డుగా ఉన్న ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని సూచించారు.యువకుని కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేసియా మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు యువకుడి కుటుంబానికి న్యాయం జరిగి వరకు అండగా ఉంటామని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ యూత్ కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమావేశం

యువత ఐక్యంగా ఉండాలి..
ప్రజాసేవలో ముందుండాలి
ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..
నూతన యూత్ నాయకులకు నియామక పత్రాల అందజేత







**రాజేంద్రనగర్,అక్టోబర్ 25 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమావేశం నిర్వహించారు.రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాక్కిడి శివచరణ్ రెడ్డి,జిల్లా యూత్ నాయకుడు నరేందర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం,యువత పాత్ర,రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు నమోదు కార్యక్రమంపై చర్చించారు.అలాగే నూతనంగా నియమితులైన కొంతమంది యూత్ నాయకులకు నియామక పత్రాలను అందజేసి బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు.యువత సమాజంలో కీలక పాత్ర పోషించాలని,ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.యువ నాయకులంతా వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు.యువతలో ఉన్న ఉత్సాహం,పట్టుదల,పని చేసే సామర్థ్యాన్ని సరైన దిశలో వినియోగిస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటరు నమోదు కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా యువ నాయకులు తమ తమ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు.ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని,ప్రజలకు అవసరమైన సమాచారం అందించి నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ప్రతి డివిజన్‌లో యువ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ధనుజయ్,ప్రేమ్ గౌడ్,సీనియర్ నాయకులు వెంకటేష్,లక్ష్మారెడ్డి, శ్రీను,గటయ్యతో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుమ్మ చెట్లు.. పిచ్చి మొక్కలతో నిండిన శ్మశానవాటిక ప్రాంగణం

**భద్రాద్రి కొత్తగూడెం** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్మశానవాటిక పరిస్థితి అధ్వానంగా మారిందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. శ్మశానవాటిక ప్రాంగణంలో తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. మృతుల అంత్యక్రియల కోసం వచ్చే కుటుంబ సభ్యులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రాంగణం పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు అత్యవసరమైన శ్మశానవాటికలో పరిశుభ్రత, సౌకర్యవంతమైన నడకదారులు అందుబాటులో ఉండాలి. అయితే తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో శ్మశానవాటికకు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు శుభ్రత పనులు చేపట్టాల్సిన సంబంధిత సిబ్బంది, పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఈ పరిస్థితిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధలో ఉండే ప్రజలకు అంత్యక్రియల సమయంలో అదనపు ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉంది. శ్మశానవాటికలోకి వెళ్లే మార్గాలు, అంతర్గత నడకదారులు సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలి. పెరిగిపోయిన తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి ప్రాంగణాన్ని శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు. మణుగూరు మున్సిపల్ అధికారులు తక్షణమే శ్మశానవాటికను పరిశీలించి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మొక్కలను తొలగించడంతో పాటు చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలి. శ్మశానవాటిక నిర్వహణకు క్రమబద్ధమైన ప్రణాళిక రూపొందించి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి. ప్రజలకు అవసరమైన సదుపాయాలపై కూడా సమీక్ష నిర్వహించి లోపాలను సరిదిద్దాలని కోరుతున్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్మశానవాటిక పరిస్థితి అధికారుల దృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ప్రజలకు అత్యవసరమైన ఈ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ అధికారులు ఎప్పుడు చర్యలు చేపడతారు? ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్మశానవాటికకు కొత్త రూపు తీసుకొస్తారా అనే ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి శ్మశానవాటికను పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం వృథా చేసిన కేసీఆర్.

**జయశంకర్ భూపాలపల్లి** కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు వరమని చెప్పి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ స్థాయిలో ప్రచారం చేసుకున్నారని, కానీ నేడు అదే ప్రాజెక్ట్ రాష్ట్రంపై ఆర్థిక భారంగా మారిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తీవ్ర విమర్శలు చేశారు.మొదట సుమారు రూ.80 వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన ప్రాజెక్ట్‌ను రీడిజైన్‌ల పేరుతో రూ.1.5 లక్షల కోట్ల వరకు పెంచారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు ప్రాజెక్ట్‌లో కుంగిపోయిన నిర్మాణాలను పునరుద్ధరించి పూర్తిస్థాయిలో నడపాలంటే మరో రూ.25 వేల కోట్ల భారం రాష్ట్రంపై పడే పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రాజెక్ట్ నిర్వహణకే ఏటా సుమారు రూ.10 వేల కోట్ల విద్యుత్ ఖర్చు అవుతుందని, దాదాపు 8,500 మెగావాట్ల విద్యుత్ అవసరమవుతుందని పేర్కొన్నారు. మరోవైపు రుణాలపై వడ్డీ, అసలు చెల్లింపులు కలిపి సుమారు రూ.14 వేల కోట్ల వరకు భారంగా మారుతున్నాయని అన్నారు.

## అక్టోబర్ 25-26 వ తేదీన జరిగే ఇందిరాపార్క్ ధర్నాల ను జయప్రదం చేయండి..

**సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ**

**జమ్మికుంట,** జమ్మికుంట స్థానిక పట్టణ కేంద్రంలో శనివారం రోజున, సిఐటియు చలో హైదరాబాద్ మల్టీపుల్ డేస్ ధర్నాను జయప్రదం చేయాలని గోడ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని×పిఆర్సి అమలు డీఏ వర్తింప చేయాలని× ప్రతి కార్మికుడికి కనీస వేతనం30,000/- రూపాయల ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని× హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పై డిమాండ్ల పరిష్కార సాధన కోసం వేలాది మంది కార్మికులతో ఇంద్ర పార్క్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదిస్తూ, ప్రభుత్వ రంగా సంస్థలన్నీ ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు గంపగుత్తగా అమ్మివేస్తూ, భవిష్యత్ తరాలచదువుకున్న పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం అనేది లేకుండా చేసే కుట్రలో భాగంగానే, ప్రభుత్వ రంగ సంస్థలను లేకుండా చేస్తుందని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన ఉత్తుత్తి మాటలేనని, కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్నా కాస్త, కుస్తో చిన్న పరిశ్రమలు మధ్యతరగతి పరిశ్రమలు మూతపడుతూ లక్షలాదిమంది కార్మికుల ఉపాధి పోయి రోడ్డున పడుతున్నారని దీనికి నిదర్శనం బిజెపి పాలిత ప్రాంతాల నుండి నిత్యం లక్షలాదిమంది కార్మికులు దక్షిణాది రాష్ట్రాలకు వలస వస్తున్నారని బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్లో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటే పొట్ట చేత పట్టుకొని ఇక్కడికి వలసలు రావలసిన అవసరం ఏముందని వలస కార్మికులతో తక్కువ వేతనాలకు పని చేయిస్తూ శ్రమదోపిడి చేస్తుంది యజమాన్యాలని ఆరోపించారు.ఈ ధర్నా కార్యక్రమనికీ ఆశ, గ్రామపంచాయతీ,మున్సిపల్, అవుట్సోర్సింగ్, స్థానిక సంస్థల ఉద్యోగులు, బీడీ, బిల్డింగ్, ట్రాన్స్పోర్ట్, హమాలి, మధ్యాహ్న భోజనం, అంగన్వాడి, మెడికల్ ఉద్యోగులు, తదితర రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జక్కుల రమేష్ యాదవ్, పుల్ల కర్ణాకర్, సుభాష్, సారంగపాణి పోచయ్య, మదనయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర పనులను వేగవంతం చేయాలి దేవాదాయశాఖ కమిషనర్ హన్మంతరావు

**జయశంకర్ భూపాలపల్లి,** గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరంలో పుష్కరఘాట్ల అభివృద్ధి పనులతో పాటు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి కాళేశ్వరం క్షేత్రంలో పర్యటించిన కమిషనర్ దేవాదాయ, నీటిపారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టిన అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న నిర్మాణ పనులను కమిషనర్ ప్రత్యేకంగా పరిశీలించారు. అన్ని నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టి, అవసరమైనంత మంది కార్మికులను నియమించి షిఫ్టుల వారీగా పనులు నిర్వహించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అక్షరాభ్యాస మండపం, అద్దాల మండపం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఆలయ పునర్నిర్మాణాన్ని రూపొందించిన ప్రణాళికకు, సంప్రదాయ వాస్తు నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి మార్పులు, వ్యత్యాసాలు చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంక్రీట్ పనుల్లో వైబ్రేటర్లను వినియోగించాలని, గోనె సంచులు, వరి గడ్డితో తగిన విధంగా వాటర్ క్యూరింగ్ చేపట్టాలని సూచించారు. ప్రతి నిర్మాణ పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి పటిష్ఠంగా పూర్తి చేయాలన్నారు.వచ్చే నెల 4వ తేదీన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కాళేశ్వరం పర్యటనకు రానున్న నేపథ్యంలో అప్పటిలోగా పనుల్లో గణనీయమైన పురోగతి సాధించాలని, నిర్మాణాలు స్పష్టమైన రూపు సంతరించుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తాగునీరు, రహదారులు, పార్కింగ్, వీఐపీ ఘాట్లు తదితర మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713